

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV STRUGGLE FOR JUSTICE


సామాన్యుడి ఆయుధంగా




సంపుటి - 06 | సంచిక 272 | ఎడిటర్ : బరిగెల శివ | శుక్రవారం 29, ఆగస్టు 2025 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాజ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్



# ప్రశ్నించడం నేరమా..?

ప్రశ్నిస్తే నేరగాల్లను చేస్తున్నారు

ప్రశ్నిస్తే చంపుతామని బెదిరిస్తున్నారు

ప్రశ్నిస్తే కుటుంబ సభ్యులను హీనంగా తిడుతున్నారు

ప్రశ్నిస్తే దాడులు చేయిస్తున్నారు

ప్రశ్నిస్తే కేసులు కట్టిస్తున్నారు

ప్రశ్నిస్తే తీవ్రవాదుల కన్నా హీనంగా పరిగణిస్తున్నారు

ప్రశ్నిస్తే పగబడుతున్నారు

ప్రశ్నిస్తే మానసికంగా వేధిస్తున్నారు

ప్రశ్నించిన వాళ్లపై కుట్రలు పన్నుతున్నారు

ప్రశ్నిస్తే చిత్రహింసలు పెడుతున్నారు

డాక్టర్ బరిగెల శివ

హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)

ప్రపంచాన్ని మార్చాలంటే శక్తివంతమైన ఆయుధం చదువు ఒక్కటేనని తెల్చి చెప్పిన నెల్సన్ మండేలా మాటలను జ్ఞాపకం చేసుకోవాలని డాక్టర్ బరిగెల అన్నారు.సమాజాన్ని ప్రశ్నించేవారు అసమర్థులుగా మారితే సమాజాన్ని పాలించేవారు దుర్మార్గులై ఏలుతారన్నారు.జై భీమ్ సంస్థల అధినేతగా 9 సంవత్సరాలుగా సొంత పత్రిక టీవీ సంస్థలను స్థాపించుకొని సమాజ బాగు కొరకు సమాజ నిర్మాణం కొరకు ప్రభుత్వాలను ప్రజా వ్యతిరేక శక్తులను ప్రశ్నిస్తూనే ఉన్నానన్నారు.దాని మూలంగా వేల సంఖ్యలో గుర్తుకు తెలియని ఫోన్ నెంబర్స్ తో బెదిరింపు కాల్స్ చేస్తూ పలు విధాలైన దారుణాలకు పాల్పడుతున్నారని తెలిపారు.సమాజంలో గొప్ప గొప్ప యోధులు

- మిగతా 2లో..




## వరద బాధితులను ఆదుకుంటాం

పంట నష్టపోయిన రైతులకు అండగా ఉంటాం

కేంద్రం నుంచి తక్షణ సాయం పొందేలా చర్యలు

వరద నష్టంపై వెంటనే నివేదికలు రూపొందించాలి

ఏరియల్ సర్వే అనంతనంరం మెదక్‌లో సమీక్షించిన సిఎం రేవంత్

2





## వర్షాలతో అప్రమత్తంగా ఉండాలి

ప్రజలకు అందుబాటులో ఉంటూ సహాయక చర్యలు

గోదావరికి వరదలతో పలు ప్రాంతాల్లో అడ్లూరి లక్ష్మణ్ పర్యటన

8



## కేయూ హాస్టల్స్‌లో "సూక్ష్మ" దోపిడీ

అడ్వాన్సుల రూపంలో అందినంత దోచుకుంటున్నారు

నిధుల సేకరణపై ఆథరైజేషన్స్ శూన్యం

జీఎస్టీ బిల్లులకు బదులుగా సాధారణ బిల్లులు పెడుతున్నారు

ఆచార్య మల్లారెడ్డి అండ ఉంటే అక్రమాలన్నీ సక్రమమైపోతున్నాయి

హాస్టల్ సొమ్మును కసదీర దోచుకున్న ఇస్తారు,నిరంజన్ లపై చర్యలు లేవు

పేడ్ బై మీ కొత్తరకం బిల్లులకు తెరలేపిన డైరెక్టర్ ఎల్ పి రాజకుమార్

సెల్ఫ్ చెక్కులు డ్రా చేయడం ముమ్మాటికీ నేరం

ఆడపిల్లల జీవితాలతో చెలగాటలాడుతున్న అధికారులు

క్రమశిక్షణను గాలికి వదిలేసి అవినీతిపై మక్కువ పెంచుకుంటున్నారు

లేడీస్ హాస్టల్స్ లో మహిళలను మాత్రమే ఉద్యోగులుగా కొనసాగించాలి

హైదరాబాద్ జై భీమ్ డెస్క్ :

కాకతీయ విశ్వవిద్యాలయంలో పేద విద్యార్థుల సొమ్మును దుర్వినియోగపరుస్తూ దోచుకుంటున్నారని విద్యార్థులు వాపోతున్నారు.డ్రాయింగ్ ఆఫీసర్స్ ఐనా అధికారులు సెల్ఫ్ చెక్కులు డ్రా చేయకూడదని అట్టిది అధికార దుర్వినియోగమని, అవినీతిమయమని తెలిసినప్పటికీ కేయూలో హాస్టల్స్ తో పాటు అన్ని విభాగాలలో సెల్ఫ్ చెక్కులు డ్రా చేస్తూ అడ్వాన్స్ ల రూపంలో డబ్బులు తీసుకొని చెల్లించకుండా చాటుమాటుగా అక్రమ సంపద సంపాదిస్తున్నారని విద్యార్థులు తీవ్రంగా మండిపడుతున్నారు.అసలైన ఆడిట్ అనుమతులు ఎలా జరుగుతున్నాయో తెలియదు గానీ జీఎస్టీ బిల్లులకు బదులుగా సాధారణ బిల్లులు పెడుతూ హాస్టల్స్ నియమాలకు తూట్లు పొడుస్తున్నారని విద్యార్థులు మదనపడుతున్నారు.2021 నుండి యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఫండ్ అకౌంట్ రూపంలో

- మిగతా 4లో..

# ప్రశ్నించడం నేరమా..?

మొదటి పేజీ తరువాయి

అందరూ ప్రశ్నిస్తూ సమాజాన్ని ప్రభావితం చేశారని గుర్తుకు చేశారు.నేటి దినాల్లో ప్రశ్నిస్తున్న వాళ్లను నేరగాల్లుగా పరిగణిస్తూ సమాజానికి దూరంగా ఉంచాలని బహు ప్రళయతాండ వమైన కుట్రలు పన్నుతున్నారన్నారు.చాతనైతే ప్రశ్నించు లేదంటే మౌనం వహించు అంతేగాని సమాజ శ్రేయస్సు కొరకు పాటుపడే వాళ్లకు అడ్డుపడడం వలన సమాజాన్ని వెనక్కి నెట్టిన వాళ్లమవుతామన్నారు. ఇనుమును ఎవరు నాశనం చేయలేరని దానికి పట్టిన తుప్పే దానిని నాశనం చేస్తుంది అలాగే మనిషిని కూడా ఎవరు నాశనం చేయరు అతని చెడు ఆలోచనలే నాశనం చేస్తాయని పివి రావు చెప్పిన మాటలను జ్ఞాపకం చేసుకోవాలన్నారు.ఎన్ని మోసాలకు పాల్పడి ఐనా సమాజంలో నిలదొక్కుకోవాలనుకోవడం వెధవ తక్కువ తనమన్నారు.ప్రజలను మోసగించడం నేర పరిగణలోనికి రాదా అంటూ గుర్తుకు చేశారు.ప్రజాసేవకు ఆటంకాలు కల్పిస్తుండడం నేరం కాదా అని ప్రశ్నించారు.ప్రజా సొమ్మును దుర్వినియోగపరుస్తుండడం నేర పరిగణలోనికి రాధా అంటూ నిలదీశారు.ఆత్మరక్షణ కోసం పోరాడే తత్వం ప్రజల లోపల ఎప్పుడూ చచ్చిపోయింది అన్నారు.మేధావులు మౌనం వహిస్తున్నందునే అజ్ఞానులు అసమర్థులు రాజ్యాలు ఏలుతున్నారన్నారు.బీరు బిర్యానీలకి ధర్నాలు చేసే రోజుల్లో యువత జీవిస్తుండడం సమాజ నాశనానికి నాంది అన్నారు.ప్రభుత్వ అధికారులైన రాజకీయ నాయకులైన మేధావులైన సమాజంలో పలుకువడగలిగిన ప్రతి ఒక్కరు చెప్పేది ఒకటి చేసేది మరొకటి అని నీతిమంతుల్లాగా శ్రీరంగనీతులు వల్లిస్తుండడం మాత్రం మానడం లేదన్నారు.ఉన్నతమైన అధికారులే పచ్చి అబద్దాలకు పాల్పడుతుంటే వ్యవస్థలు రక్షించబడేది ఎలా అన్నారు.చదువు మనిషికి ఎంత ప్రాధాన్యతనో చదువును దానం చేసే వ్యక్తులకు మాత్రమే అర్థమవుతుందన్నారు. ఓయూ ఠాగూర్ ఆడిటోరియం వేదికగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అన్ని దానాల కన్నా విద్యా దానం చాలా గొప్పదని పేద విద్యార్థులకు కావలసినంత విద్యను అందించడం వల్ల వాళ్లను ప్రయోజకులను చేయగలమని సూచించారు. రాష్ట్ర విద్యాశాఖ మంత్రిగా రాష్ట్ర ముఖ్యమంత్రిగా విద్యార్థులకు చదువును అందించాలని రూఢీగా, స్పష్టంగా,సుస్పష్టంగా, తెలియజేస్తే అన్ని విశ్వవిద్యాలయాల అధికారులు విద్యార్థుల పట్ల దురుసుగా ప్రవర్తిస్తూ విద్యార్థులకు అందించబడే విద్యలో, పరిశోధనలో తీవ్రమైన రాజకీయాలు చేస్తున్నారన్నారు.పూటకో అబద్ధాలాడే అధికారుల వల్ల వ్యవస్థలకు చాలా ప్రమాదం వాటిల్లుతుందన్నారు.సాధ్యమైతే సాయంచేయాలి గానీ సాటి విద్యార్థుల జీవితాలతో చలగాటాలు ఆడకండని సూచించారు.సామాజిక బాధ్యతను కొనసాగిస్తున్న జై భీమ్ సంస్థ చైర్మన్ గా ఎక్కడ పక్షపాతానికి అవకాశంలేకుండా ఉంటున్నానన్నారు.ఏ వ్యవస్థలో చూసిన ఎక్కువగా అవినీతిపరులే కనిపిస్తున్నారన్నారు.లెక్కలేసుకొని దోచుకునే రోజులు నడుస్తున్నాయని తీవ్రంగా మండిపడ్డారు.బ్యాంకులకు టోకరా వేసిన వాళ్ళు బానే ఉంటున్నారని అన్ని సౌలతులతో ఆనందవంతమైన జీవితాలను గడుపుతున్నారని నిలదీశారు.మాటకు కట్టుబడి జీవించలేని మనుషులు బ్రతికున్న వృధానేనన్నారు.మేధావులంతా అసమర్థులు అవుతుండగా కళాకారుల గళం మాత్రమే సమాజాన్ని గలగల పారేలా ప్రభావితం చేస్తుందన్నారు.ఎవ్వరు చూసినా పైస సంపాదనే తప్ప మరొకటి లేదన్నారు.అధికారం ఉన్నోనికి ఇంకా కాస్త బోనస్ లభిస్తుంది అని తెలియజేస్తూ న్యాయస్థానాలు విస్తుపోయే విధంగా దోపిడి జరుగుతుందని గుర్తుకు చేశారు.దళారీ వ్యవస్థకు దండం పెట్టాలని తెలియజేస్తూ ప్రతి రాజకీయ నాయకుని ఇంటి ముందు దళారీదారుల ఫ్లెక్సీలే వెలిసిపోతూ రాజకీయాలను తప్పుదారి పట్టిస్తున్నాయన్నారు.రాజకీయ నాయకులను ప్రశ్నించాలంటూ రాజకీయ నాయకులను నిలదీయాలంటూ యువతకు పిలుపునిచ్చారు.అందరూ జోకుడు వ్యవస్థకు దాహోర్తిగా మారితే ప్రశ్నించేవాడు ఎవరన్నారు.అవినీతిని ప్రశ్నించండి అక్రమాలను ప్రశ్నించండి సామాన్య హక్కుల కోసం ప్రశ్నించండి అంటూ పిలుపునిచ్చారు.దేశ భవిష్యత్తు ప్రశ్నించడంపైనే ఆధారపడి ఉందని ప్రస్తుత రోజుల్లో అది పూర్తిగా నిర్వీర్యమై పోయిందన్నారు.ఎవరో ఏదో చేస్తారులే అనుకొని మౌనం వహించడం మనకు మనల్ని మోసం చేసుకోవడమే అన్నారు.అధికారి తప్పు చేస్తే ప్రశ్నించి నిలదీసి సమాజం ముందు దోషిగా నిలబెట్టగలిగే ధైర్య సాహసాలను ప్రదర్శించగల యువత ముందుకు వచ్చి వాటిని నిర్వర్తించినప్పుడే వ్యవస్థలు బాగుపడేవన్నారు.పోరాటాలు మానవ హక్కుగా భావిస్తూ జీవితాలు చాలిస్తున్న పేదల కోసం పోరాట పఠిమను కనపరుస్తూ ప్రశ్నించాలన్నారు.మాట నిలబెట్టుకోలేని అధికారులను నిలదీయండని సూచించారు.అవినీతి అక్రమాలు కొనసాగిస్తూ అడ్డగోలుగా సంపాదించుకుంటున్న అధికారులను నిలదీస్తూ యుద్ధ ప్రాతిపదికన ప్రశ్నించాలన్నారు.ప్రస్తుతం దేశ రాజకీయాలు విచ్ఛిన్నమైపోతూ వ్యవస్థలను రాజకీయాలను అదుపులో పెట్టుకొని ప్రజల జీవితాలను శాసిస్తున్నాయన్నారు.కొంతమంది సోషల్ మీడియా వేదికగా ధైర్యంగా ప్రశ్నిస్తుంటే వాళ్లందరిపై అడ్డగోలు క్రిమినల్ కేసులు నమోదు చేసి చరిత్రహీనతకు తెర తీపుతున్నారన్నారు.ఒకప్పుడు ప్రశ్నించే తత్వం ప్రశ్నార్థకంగా, సాహసవంతంగా ఉండేదని నేటి ప్రశ్నించే తత్వం అమ్ముడు పోయే స్థాయికి దిగజారిందన్నారు.నాటి ప్రశ్నించే తత్వం వల్ల సమాజం బాగుపడి పదిమందికి మేలు చేకూర్చబడితే నేటి ప్రశ్నించే తత్వం వల్ల సమాజం నిర్వీర్యమై 10 మంది నాశన మైపోతున్నారన్నారు.అధికార వర్గాన్ని ప్రశ్నించినోడే మొనగాడుగా చలామణి అవుతాన్నారన్నారు.ఆకాశమంత అధికారం ఉండి ఏం లాభం అడ్డగోలు పనులు చేయడానికి తప్ప ఆదర్శవంతమైన పనులు చేయడానికి ఏ ఒక్కరూ పూనుకొనడం లేదన్నారు.పదిమందికి మేలు జరిగే సహాయాలు చేయాలి గాని 10 మందికి కీడు తలపెట్టే పనులు చేయొద్దన్నారు.దేశంలో పెరిగిపోతున్న విధ్వంసాలను దృష్టిలో పెట్టుకొని ప్రతి ఒక్కరు ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలన్నారు.ప్రశ్నించడాన్ని నేరంగా పరిగణించొద్దని హితవు పలికారు.జాతీయ కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ప్రశ్నించే తత్వం ప్రపంచ దేశాలకు కొత్త సందేశాన్ని చేరవేస్తుందన్నారు.ప్రభుత్వ వైఫల్యాల నైనా,ప్రభుత్వ వ్యవస్థల వైఫల్యాలనైనా ప్రశ్నించే విషయంలో ప్రతి ఒక్కరూ నిబద్ధతను కలిగి ఉండాలన్నారు.ప్రశ్నించడం మానేస్తే పతనమైపోతామని ప్రశ్నించడం వల్ల పగస్తులమైపోయి శత్రువులమైపోయి నిందలు పడతామేమో గాని సమాజ శ్రేయస్సు కొరకు అహర్నిశలు కష్టపడుతున్నామని ఆత్మధైర్యం మనస్సాక్షి గొప్పతనాన్ని అంటిపెట్టుకొని జీవిస్తున్నామని గర్వపడతామన్నారు.సామరస్యంగా జీవిస్తున్న పాస్టర్లను అకారణంగా అడ్డగోలుగా హతమారుస్తూ భయంకరమైన పాపాన్ని భయంకరమైన శాపాన్ని భయంకరమైన నాశనాన్ని కొని తెచ్చి పెట్టుకోవడమే కాకుండా వాళ్ల వాళ్ల రాబోయే తరాలకు కూడా తలపెట్టబడేలా చేస్తున్నారని ఆవేశంతో,ఆవేదనతో గుర్తుకు చేశారు.దేశంలో ప్రధాన సమస్య ఆర్థిక సమతుల్యమని దానిని దుర్వినియోగంగా ఖర్చు చేస్తూ ప్రజల జీవితాలకు తీరని అభ్యంతరాలను అంతరాయాలను కల్పిస్తున్న ప్రభుత్వాలను కచ్చితంగా ప్రశ్నించి తీరాలన్నారు.ప్రభుత్వ నాయకులైన ప్రతిపక్ష నాయకులైన సమాజంపై గౌరవమున్న ప్రతి వ్యక్తి అధికారంతో సంబంధం లేకుండా పదవులతో సంబంధం లేకుండా రాజకీయాలతో సంబంధం లేకుండా సమాజ శ్రేయస్సు కొరకు ప్రజల శ్రేయస్సు కొరకు ప్రభుత్వ వ్యవస్థల శ్రేయస్సు కొరకు ప్రశ్నిస్తున్న వాళ్లను పగబట్టడం మానేసి వ్యవస్థలలో తప్పులకు పాల్పడుతున్న వ్యక్తులను సరిదిద్దే ప్రయత్నం చేస్తే ప్రశ్నించే వాళ్ళు అవసరం ఉండదన్నారు.మీరు ప్రశ్నించారు ప్రశ్నించే వాళ్ళని ప్రశ్నించనివ్వరు వ్యవస్థ బాగుపడేదెలా అంటూ ఘాటుగా స్పందించారు.ఆత్మగౌరవంతో బ్రతకడం నేర్చుకోండి గానీ ఆత్మగౌరవాన్ని సంపుకొని బతకకుండానే సూటిగా చెప్పారు.



## తెలంగాణ బీఎస్పీ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా ఇబ్రాం శేఖర్

**హైదరాబాద్ (జై భీమ్ న్యూస్)**



లక్నోలో బుధవారం జరిగిన పార్టీ సమావేశంలో బీఎస్పీ అధినేత మాయావతి తెలంగాణ బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా ఇబ్రాం శేఖర్ పేరును అధికారికంగా ప్రకటించారు. నిబద్ధత, అంకితభావానికి గుర్తింపుగా ఈ గౌరవం లభించిందని పార్టీ వర్గాలు పేర్కొన్నాయి. ఇబ్రాం శేఖర్ ఇప్పటి వరకు పార్టీ జనరల్ సెక్రెటరీ, స్టేట్ సెంట్రల్ కోఆర్డినేటర్గా కీలక భాద్యతలు నిర్వహించారు. అంతేకాకుండా బడంగ్పేట మున్సిపాలిటీలో డిప్యూటీ మేయర్గా విజయవంతంగా పనిచేశారు. బీఎస్పీ నుంచి పలు ఎన్నికల్లో గెలిచిన ఏకైక నాయకుడిగా ఆయనకు ప్రత్యేక గుర్తింపు ఉంది. 2006లో స్వతంత్ర అభ్యర్థిగా బాలాపూర్ సర్పంచ్గా గెలిచిన శేఖర్, 2013లో మున్సిపల్ కౌన్సిలర్గా విజయం సాధించారు. 2020లో బడంగ్పేట్ మున్సిపాలిటీలో కార్పొరేటర్గా గెలిచి, ఒక్కరే బీఎస్పీ అభ్యర్థి అయినప్పటికీ తన రాజకీయ చాకచక్యంతో డిప్యూటీ మేయర్ పదవి దక్కించుకున్నారు. 2013లో బీఎస్పీలో చేరిన ఆయన, "బహుజన సమాజానికి నిజమైన న్యాయం, రాజ్యాధికారం దక్కాలంటే కేవలం బీఎస్పీ ద్వారానే సాధ్యమని తెలుసుకొని పార్టీలో చేరాను" అని గతంలో పేర్కొన్నారు. "బహుజనులకు రాజ్యాధికారమే నా సంకల్పం" అని స్పష్టం చేసిన కొత్త అధ్యక్షుడు ఇబ్రాం శేఖర్, "బహుజనులు రాజకీయంగా ముందుకు వచ్చినప్పుడే ఆర్థిక, సామాజిక సమానత్వం సాధ్యమవుతుంది. ఓటు ఒక పోరాట సాధనం, దాన్ని అమ్ముకోవడం అంటే మనల్ని మనమే అమ్ముకోవడమే. దేశానికి ప్రస్తుత పరిస్థితుల్లో బెహన్ మాయావతి మార్గదర్శకత్వం అత్యవసరం. ఆమె ప్రధాని అయితే పీడిత వర్గాల కలలు నిజమవుతాయి" అని పేర్కొన్నారు. ఈ కీలక భాద్యతలు అప్పగించినందుకు బీఎస్పీ జాతీయ అధ్యక్షురాలు బెహన్ మాయావతికి, జాతీయ కన్వీనర్ ఆకాష్ ఆనంద్, జాతీయ కోఆర్డినేటర్ రాజారాంకి కృతజ్ఞతలు తెలిపారు. సీనియర్లు, మేధావుల సూచనలతో పార్టీని క్షేత్ర స్థాయిలో బలోపేతం చేస్తానని ఆశాభావం వ్యక్తం చేశారు. తెలంగాణలో బహుజన ఉద్యమాలకు కొత్త దిశా నిర్దేశం చేసే నాయకుడిగా ఇబ్రాం శేఖర్ అడుగులు ఇప్పుడు రాష్ట్ర రాజకీయాల్లో కీలకం కానున్నాయి.

## వరద బాధితులను ఆదుకుంటాం

**పంట నష్టపోయిన రైతులకు అండగా ఉంటాం**
**కేంద్రం నుంచి తక్షణ సాయం పొందేలా చర్యలు**
**వరద నష్టంపై వెంటనే నివేదికలు రూపొందించాలి**
**ఏరియల్ సర్వే అనంతనంరం మెదక్‌లో సమీక్షించిన సిఎం రేవంత్**

**మెదక్,ఆగస్ట్28(జై భీమ్ న్యూస్) :**

వరదల్లో చిక్కుకొని మృతిచెందిన బాధిత కుటుంబాలకు, పంట నష్టపోయిన రైతులకు సహాయం చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీనిచ్చారు. పరిహారానికి సంబంధించి పూర్తి నివేదికలను సిద్ధం చేయాలని ఫోన్‌లో చీఫ్ సెక్రటరీకి ఆదేశాలు ఇచ్చారు. వర్షాలు- వరదలపై మెదక్ ఎస్పీ కార్యాలయంలో జరిగిన సమీక్షా సమావేశంలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. ఈ నేపథ్యంలో అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. కేంద్రం నుంచి అత్యవసరంగా నిధులు కోరేలా రిపోర్ట్ తయారు చేయాలని జిల్లా అధికారులను సీఎం రేవంత్ ఆదేశించారు. వరద తగ్గగానే పంట నష్టంపై క్షేత్రస్థాయిలో పర్యటించి నివేదిక తయారు చేయాలని ఆజ్ఞాపించారు. ప్రమాదకర పరిస్థితుల్లో ఉన్న ప్రభుత్వ పాఠశాలల భవనాలను గుర్తించి, వాటిల్లో ఉన్న విద్యార్థులను వేరే చోటకు మార్చాలని సూచించారు. రామాయంపేట ఎస్సీ మహిళా డిగ్రీ కళాశాలకు పక్కా భవనం కోసం ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. వర్షాలు, వరదల నేపథ్యంలో నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వరదల్లో నష్టపోయిన వారిని ప్రభుత్వం తప్పకుండా ఆదుకుంటుం దని హామీనిచ్చారు. ఇదే కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి సీతక్క కూడా వరదలపై సమీక్షించారు. కామారెడ్డిలో జరిగింది ప్రకృతి విపత్తని, వర్షాలు తగ్గగానే పంట నష్టాన్ని అంచనా వేసి అందరినీ ఆందుకుంటామని అన్నారు. నష్టంపై సీఎంకు నివేదిక ఇస్తామని, కేంద్రం కూడా సహకరించాలని విజ్ఞప్తి చేశారు. రెండు, మూడ్రోజుల్లో రవాణా మెరుగుపరుస్తామని మంత్రి సీతక్క తెలిపారు. కాగా, వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి బృందం పెద్దపల్లి, మెదక్ జిల్లాల్లో ఏరియల్ సర్వే నిర్వహించారు. కామారెడ్డిలోనూ పర్యటించాల్సి ఉండగా.. చివరి నిమిషంలో పర్యటన రద్దు అయ్యింది.

## ఉత్తర భారతంలో భారీ వర్షసూచన

న్యూఢిల్లీ,ఆగస్టు 28(జై భీమ్ న్యూస్): దేశ వ్యాప్తంగా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరిం చింది. ఉత్తరాఖండ్‌లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని చెప్పింది. చమోలీ, భా గేశ్వర్, పథోరాగర్ జిల్లాలకు ఆరెంజ్ ఆలర్ట్ జారీ చేసింది. అదే విధంగా ఉత్తర కాశీ, తెహ్రీ గర్వాల్, రుద్రప్రయాగ్, హరిద్వార్, అల్మోరా, నైనీతాల్ ఉదంసింగ్ నగర్ కు యెల్లో అలర్ట్ జారీ చేసింది. అదే విధంగా హిమాచల్ ప్రదేశ్ లోనూ భారీ వర్షాలు కురుస్తాయన్న ఐఎండీ.. సోలన్, సిర్మౌర్ ప్రాంతాలకు యెల్లో అలర్ట్ జారీ చేసింది. పంజాబ్ లోని గురుదాస్పుర్, పఠాన్ కోట్ జిల్లాలకు భారీ వరద ముంపు ఉందన్న హెచ్చరికలతో ఆర్మీ, ఎన్డీఆర్ఎఫ్ సహా ఇతర అన్ని విభాగాల సిబ్బందిని మోహరించారు.

## క్రీడా బకాయిలు విడుదల చేసిన ప్రభుత్వం

అమరావతి,ఆగస్టు 28(జై భీమ్ న్యూస్): ఏపీలోని క్రీడాకారులకు రాష్ట్ర ప్రభుత్వం తీపి కబురు అందించింది. గత ప్రభుత్వం బకాయిలు పెట్టిన క్రీడా ప్రోత్సాహకాలను కూటమి ప్రభుత్వం విడుదల చేసింది. రూ.4.9కోట్ల క్రీడా ప్రోత్సాహకాలను విడుదల చేసినట్టు ప్రభుత్వం గురువారం ప్రకటించింది. దీంతో రాష్ట్రంలోని 43 మంది అంతర్జాతీయ క్రీడాకారులకు లబ్ధి చేకూరనుంది. క్రీడలు, క్రీడాకారుల పట్ల ఉన్న చిత్తశుద్ధిని ప్రభుత్వం నిరూపించుకుందని ఈ సందర్భంగా శాప్ ఛైర్మన్ రవినాయుడు అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా క్రీడాకారు లందరూ హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారని చెప్పారు. క్రీడా ప్రోత్సాహకాలు విడుదల చేసినందుకు సీఎం చంద్రబాబు, డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్, క్రీడాశాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డికి క్రీడాకారుల తరఫున రవినాయుడు కృతజ్ఞతలు తెలిపారు. ఇదిలావుంటే గత ఐదేళ్ల వైకాపా హయాంలో క్రీడలను విస్మరించారని, ఆడుదాం ఆంధ్రా.. పేరుతో రూ.125 కోట్లు- దోచేశారని శాప్ ఛైర్మన్ రవినాయుడు ఆరోపించారు. ఆ నిధులు ఒక జిల్లాకు ఇస్తే చక్కటి మౌలిక సదుపాయాలు వచ్చేవన్నారు. విశాఖలో వీఎంఆర్డీఏతో కలిసి క్రీడా సౌకర్యాలు కల్పిస్తున్నట్టు- చెప్పారు.కరణం మల్లీశ్వరి సహకారంతో విశాఖలో వెయిట్ లిఫ్టింగ్ అకాడమీ ఏర్పాటు- చేయాలని యోచిస్తున్నట్టు- తెలిపారు. 2029 నేషనల్ గేమ్స్‌కు మన రాష్ట్రం ఆతిథ్యం ఇచ్చేలా బిడ్ వేస్తున్నామని, 2027లో పారా అథ్లెట్ పోటీ-లకు విశాఖ ఆతిథ్యమిచ్చేలా ప్రయత్నాలు చేస్తున్నామన్నారు. క్రీడలకు 3 శాతం రిజర్వేషన్ అమలు చేస్తున్నామని తెలిపారు. ప్రో కబడ్డీని ప్రోత్సహిస్తున్నామన్నారు.

# కామారెడ్డి వరద ప్రాంతాల్లో.. మంత్రి సీతక్క పర్యటన







**స్థానిక ప్రజలతో మాట్లాడి పరిస్థితి సమీక్ష**
**బాధితులకు తక్షణ సాయం అందించాలని ఆదేశం**

**కామారెడ్డి,ఆగస్ట్28(జై భీమ్ న్యూస్):**

జిల్లాలో వరద ప్రభావిత ప్రాంతాలను రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క పరిశీలించారు. లోతట్టు ప్రాంతాల్లోని ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించి అన్ని సదుపాయాలు కల్పించాలని అన్నారు. పునరావాస కేంద్రాల్లో ఆహారం, మంచినీరు, వైద్య సేవలు నిరంతరం అందుబాటులో ఉంచాలని, అధికారులు క్షేత్రస్థాయిలో ఉండి ప్రజలకు భరోసా కల్పించాలని అధికారులకు సూచించారు. ప్రజల ప్రాణాలు, ఆస్తుల రక్షణ ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యతనిస్తుందని అధికారులు వరద ప్రభావిత ప్రాంతాల్లో ఉండి ప్రతి కుటుంబానికి అవసరమైన సాయం అందించాలన్నారు. ఈ పర్యటనలో ప్రభుత్వ సలహాదారు మహ్మద్ అలీ షబ్బీర్, జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కర్ జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ పాల్గొన్నారు. వరుసగా కురుస్తున్న అధిక వర్షాల కారణంగా ముంపునకు గురైన కామారెడ్డి పట్టణంలోని జి.ఆర్ కాలనీని మంత్రి స్వయంగా పరిశీలించారు. స్థానిక ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ వరద ప్రభావిత ప్రాంతాల్లో రవాణా అంతరాయాలు, విద్యుత్ సమస్యలు, త్రాగునీటి సరఫరాను పునరుద్ధరించాలన్నారు. సహాయక చర్యలు నిరంతరంగా కొనసాగుతాయన్నారు. ప్రభుత్వం, అధికారుల అప్రమత్తత వల్ల ప్రాణనష్టాన్ని నివారించగలిగామని, వరద ముంపులో చిక్కుకున్న చాలామందిని రక్షించామనిసీఎం గారు వర్షాలు వరదల మీద వరుస సమీక్షలు నిర్వహిస్తూ మంత్రులను, అధికార యంత్రాంగాన్ని గైడ్ చేస్తున్నారన్నారు. అర్ధరాత్రి అకస్మాత్తుగా క్లౌడ్ బరస్ట్ జరగటం వల్ల వరద ఉధృతి పెరిగిందని, వర్షాల వల్ల జరిగిన నష్టాన్ని అంచనావేస్తున్నామని బాధితులు ఆందోళన చెందకుండా ధైర్యంగా ఉండాలని ప్రభుత్వం తప్పకుండా ఆదుకుంటు-ందన్నారు. ప్రభుత్వం వరద బాధితులకు స్థానిక అధికారుల ద్వారా ఆహారాన్ని సరఫరా చేస్తున్నామని ప్రకృతి విపత్తుల సమయంలో రాజకీయాలు చేయకుండా ఎవరికి తోచినట్టు-గా వారు బాధితులకు అండగా ఉండాలని, లోతట్టు- ప్రాంతాల ప్రజలు దయచేసి పునరావాస కేంద్రాల్లోకి వెళ్లాలని కోరారు. ఎలాంటి విపత్కాల పరిస్థితులు తలెత్తిన ఎదుర్కునేందుకు ప్రభుత్వ యంత్రాంగమంతా సిద్ధంగా ఉందన్నారు.

# వందామి ! బుద్ధో...వినాయకో !




డాక్టర్, బరిగెల శివ

**జై భీమ్ డెస్క్ (హైదరాబాద్)**

బుద్ధునికి ఉన్న అనేక పేర్లలో వినాయక అనేది ఒకటి. బౌద్ధ సాహిత్యంలో, సంప్రదాయంలో బుద్ధుణ్ణి ఏనుగుతో పోలుస్తారు. బుద్ధుణ్ణి ఏనుగు రూపంలో కూడా చిత్రిస్తారు. ఏనుగుకు 'కరి', 'నాగ', 'గజ' అనే పేర్లు ఉన్నాయి. ఇందులో 'నాగ' అనే పదం బౌద్ధంలో ప్రధానంగా ఉంది. బుద్ధుణ్ణి 'మహానాగ' అంటారు. క్రీస్తుపూర్వం 600 సంవత్సరం నాటికి మన దేశంలో ఉన్న గ్రంథాలలో బుద్ధుణ్ణి తప్ప మరొకరిని ఏనుగుతో పోల్చిన దాఖలాలు కానీ, ఏనుగును పూజించిన ఆనవాళ్ళు కానీ ఇంతవరకూ దొరకలేదు. ఏనుగుతో పోల్చిన తొలి వ్యక్తి బుద్ధుడే! ఏనుగు రూపాన్ని పూజించిన తొలి ధార్మికులు బౌద్ధులే! పురాతన బౌద్ధారామాల్లో, శ్రీలంక, బర్మా, థాయిలాండ్, చైనా, జపాన్ లాంటి ప్రపంచంలోని బౌద్ధ దేశాల్లో ఈనాటికీ బుద్ధుణ్ణి ఏనుగు రూపంలో గౌరవించే సంప్రదాయం ఉంది. అశోకుడు వేయించిన జౌగడ్, కాల్సి శాసనాలతో దొరికిన బుద్ధ ప్రతిమల కింద 'గజోత్తమా!' అని ఉంటుంది. దీనికి సంబంధించిన అనేక గాథలను బౌద్ధ వ్మాయంలో చూడవచ్చు.

ఒక రోజు బుద్ధుడు రాజగృహ నగరం రాజవీధిలో నడచి పోతున్నాడు. ఎలాగైనా బుద్ధుణ్ణి హతమార్చి, బౌద్ధ సంఘాన్ని తన హస్తగతం చేసుకోవాలని చూస్తున్నాడు దేవదత్తుడు. మొదట మగధ రాజు అజాతశత్రుకు చాడీలు చెప్పి, బుద్ధుణ్ణి శిక్షించాలని చూశాడు. కానీ, అజాతశత్రు నిజం తెలుసుకొని, దేవదత్తుణ్ణే దూరం పెట్టాడు. ఆ తరువాత దేవదత్తుడు అనేక పన్నాగాలు పన్నాడు. నాళాగిరి అనే మదపుటేనుగును బుద్ధుడి మీదకు ఉసిగొల్పడం వాటిలో ఒకటి.

మావటి ఇచ్చిన శిక్షణ ప్రకారం నాళాగిరి ఘీంకరిస్తూ, వీధిలో పరుగులు తీస్తూ, కాలికి దొరికినదాన్నల్లా తొక్కేస్తూ, తొండానికి అందినదాన్నల్లా పట్టి విసిరేస్తూ వేగంగా బుద్ధుడి దగ్గరకు వచ్చింది. బుద్ధుణ్ణి ఒడిసి పట్టుకోవాలనీ, విసిరి కొట్టాలనీ తొండాన్ని మెలితిప్పి కొట్టాలనీ దాని ఉద్దేశం. తొండాన్ని మెలితిప్పి, వెనుక నుంచీ బుద్ధుడి నడుమును చుట్టడానికి ప్రయత్నించింది. కానీ వేగంగా వెనక్కు ముడుచుకుంది.

అప్పుడు గమనించాడు బుద్ధుడు. హిమగిరి శిఖరానికి మించిన నిబ్బరం ఆయనది. నెమ్మదిగా వెనక్కి తిరిగాడు. నాళాగిరి కళ్ళలోకి చూశాడు. దయాపూరితమైన ఆయన దృక్కులు దాని కంటపడ్డాయి. అంతే! ముందరి కాళ్ళ మీద వంగి, తొండం మోడ్చి నమస్కరించింది. 'ఇది బుద్ధుడి మహిమ' అని అందరూ అనుకున్నారు. 'బుద్ధుడి కరుణ' అని ఆ ఏనుగుకు మాత్రమే తెలుసు.

అప్పటికి కొన్నేళ్ళ క్రితం... నాళాగిరి చిన్న గున్నగా ఉన్న సమయంలో అది తల్లి నుంచి తప్పిపోయింది. అడవిలో వేటగాళ్ళు పన్నిన ఇనుప ఉచ్చుల్లో చిక్కుకుపోయింది. రోదించింది. తల్లడిల్లింది. ఆ సమయంలో బుద్ధుడు అక్కడే వర్షావాసం గడుపుతున్నాడు. ఆ ఏనుగు గున్నను ఉచ్చుల నుంచి విడిపించి కాపాడాడు. దాని కాలి గాయాలకు ఆకుపసర్లు వేసి కట్టు కట్టాడు. ఆ తరువాత అది మగధ రాజు ఆస్థానానికి చేరింది. చివరికి బుద్ధుడి మీదే దాన్ని ప్రయోగించారు.

ఇది కథ కాదు... నిజం. దీనిలో విశేషం ఏమిటంటే జంతు ప్రపంచంలో జ్ఞానం ఉన్న జంతువుగా ఏనుగును గుర్తిస్తారు. అన్ని సంవత్సరాల తరువాత కూడా అది బుద్ధుని రూపాన్నీ, స్పర్శనూ, వాసననూ గుర్తించింది. అందుకే 'ఇంటెలిజెంట్ ఏనిమల్'గా ఏనుగుకు గుర్తింపు. ఎక్కువ కాలం గుర్తు పెట్టుకోవడాన్ని 'ఎలిఫెంట్ మొమొరీ' అంటారు.

బుద్ధుడు ఎప్పుడైనా వెనక్కు తిరిగి చూడవలసి వస్తే తలతిప్పి చూసేవాడు కాదు. మనిషి మొత్తం వెనక్కు తిరిగి చూసేవాడు. ఇలా చూడడాన్ని 'నాగావలోకనం' అంటారు. అంటే ఏనుగులా చూడడం.

ఉదాయి అనే భిక్షువు బుద్ధుడిని భద్రగజంతో పోలుస్తూ "పర్వతాల్లో హిమగిరి ఉన్నతమైనది. జంతువుల్లో భద్రగజం శ్రేష్టమైనది. గురువుల్లో తథాగతుడు అలాంటి వాడు" అంటూ – "బుద్ధుడు అనే భద్రగజానికి శీలం, ధ్యానం అనేవి ముందరి పాదాలు. కరుణ, మైత్రి వెనుక పాదాలు. ఓర్పు (ఉపేక్ష) తెల్లని ఏకదంతం. శ్రద్ధ – తొండం. జ్ఞాపకశక్తి – ఘీంకారం. శిరస్సు –ప్రజ్ఞ. వివేకం – తోక. మేధస్సు – కార్యాచరణ. ధర్మోపదేశాలే పెద్ద బొజ్జ" అంటూ వర్ణించాడు.

ఋగ్వేద ఆర్యులకు గుర్రం, సింధూ ప్రజలకు దున్నపోతు (పశుపతి) చిహ్నాలైతే బౌద్ధులకు చిహ్నం ఏనుగు (నాగం). అందుకే ప్రతి బౌద్ధరామంలో ఏనుగు ప్రతిమలు ఉంటాయి. బుద్ధుణ్ణి జ్ఞానానికి ప్రతీక అయిన ఏనుగుతో పోలుస్తూ వినాయకునిగా ప్రపంచం కీర్తించింది, గౌరవించింది. ఈ గౌరవం బుద్ధుణ్ణి ప్రకృతికీ, ప్రజ్ఞకూ, జీవకారుణ్యానికీ ప్రతీకగా నిలబెట్టింది. అందుకే...

వందామి! బుద్ధో వినాయకో...!
విమల విజ్ఞాన తేజో ప్రకాశికో...!
దయా సింధో! ధమ్మ నాయకో!



డాక్టర్ బరిగెల శివ
జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్

# వినాయక మండపం వద్ద భక్తులకు అన్నదానం



**ఐనవోలు, (జై భీమ్ న్యూస్)**

వినాయక నవరాత్రి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా ప్రతి రోజు భక్తిశ్రద్ధలతో భగవంతుని పూజిస్తూ భజన పాటలు ఆలపిస్తున్నారు.గురువారం మండల కేంద్రం లోని నందిబొమ్మ సమీపంలో మజ్జిగ హైమ జైపాల్ ఆధ్వర్యంలో వినాయక మండపం వద్ద మహా అన్నదానం నిర్వహించారు.కాలనీవాసులతో పాటు, పరిసరాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.తొలుత స్వామివాకి నైవేద్యం సమర్పించి అన్నసమారాధన నిర్వహించారు.

## పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన వర్ధన్నపేట ఎమ్మెల్యే కే.ఆర్ నాగరాజు





**జై భీమ్ న్యూస్ వరంగల్**

ఎనుమాముల మార్కెట్ వాటర్ ట్యాంక్ నుంచి హ్యాపీ హోమ్స్ టవర్స్ వరకు హెచ్.డి.సి.ఈ 160ఎం.ఎం డాయా మంచినీటి పైప్లైన్ కోసం శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే నాగరాజు. ఎస్.ఆర్ నగర్ గ్రామంలో లో 50 లక్షల రూపాయల నిధులతో నిర్మాణం చేపడుతున్న సిసి డ్రైనేజ్ వ్యవస్థను పరిశీలించిన ఎమ్మెల్యే, ఎంపీ, జిల్లా కలెక్టర్. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 14వ డివిజన్ పెనుమాముల హ్యాపీ హోమ్స్ టవర్స్ నందు నేడు ఎనుమాముల మార్కెట్ వాటర్ ట్యాంక్ నుంచి హ్యాపీ హోమ్స్ టవర్స్ వరకు హెచ్.డి.సి.ఈ 160ఎంఎం డాయా మంచినీటి పైప్లైన్ కోసం శంకుస్థాపన చేసిన గౌరవ వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజులి.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ.. "ప్రజల పర్యవేక్షణలో నాణ్యమైన తాగునీటి సరఫరా అందించడం మా ముఖ్య కార్యం. ఈ పైప్లైన్ నిర్మాణం పూర్తయిన వెంటనే, ఇక్కడ హ్యాపీ హోమ్స్ టవర్స్ కి తాగునీటి సమస్య నుండి ఉపశమనం కలుగుతుంది. ప్రభుత్వం అన్ని దిశల్లో అభివృద్ధిని కోరుకుంటోంది. మిషన్ భగీరథ వల్ల అనేక ప్రాంతాలు అనుకూలత పొందుతాయి అన్నారు. ఇది ప్రజలకు శుద్ధమైన, సరిపడా నీటి సరఫరాకు మంచి అడుగు, మిషన్ భగీరథ నీళ్లు పంపిణీ వ్యవస్థ మరింత మెరుగుపడుతుందని ఆశిస్తున్నాము అన్నారు. అంతకుముందు ఎస్.ఆర్ నగర్ లో 50 లక్షల రూపాయల నిధులతో నిర్మాణం చేపడుతున్న సిసి డ్రైనేజ్ వ్యవస్థను జిల్లా కలెక్టర్ సత్య శారద దేవి మరియు ఎంపీ కడియం కావ్య తో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించి అనంతరం పూర్తిగా చెత్తతో పేరుకుపోయి ఉన్న డ్రైనేజీ వ్యవస్థ పరిశీలించి స్థానికులతో వివరాలు అడిగి తెలుసుకున్నారు. త్వరలోనే గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి నిధులు మంజూరు చేయించి వచ్చే వర్షాకాలం నాటికి పూర్తిగా డ్రైనేజీ పనులు పూర్తి చేయించి చుక్క నీరు నిలవకుండా చూస్తాన్న ఎమ్మెల్యే నాగరాజు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ తూర్పాటి సులోచన సారయ్య, డివిజన్ అధ్యక్షుడు సయ్యద్ ఇంతియాజ్ డివిజన్ గ్రామ స్థాయి నాయకులు కార్యకర్తలు వివిధ అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విశాఖపట్నంలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు

హైదరాబాద్ హైటెక్ సిటీ తరహాలో రూపకల్పన

**అమరావతి,ఆగస్టు 28(జై భీమ్ న్యూస్):**

విశాఖపట్నంలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటుపై ప్రభుత్వం అధికారిక ప్రకటన చేసింది. హైదరాబాద్‌లోని హైటెక్ సిటీ తరహాలో విశాఖలోని మధురవాడ దగ్గర 500 ఎకరాల్లో డేటా సిటీని అభివృద్ధి చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. హౌసింగ్ డేటా సెంటర్లు, కృత్రిమ మేధ (ఏఐ) హబ్‌ల ఏర్పాటుకు అందులో చోటు- కల్పించనుంది. డీప్ -టె-క్నాలజీ, బిగ్ డేటా, ఏఐ రంగాల్లో ప్రపంచ వ్యాప్తంగా విస్తృత అవకాశాలున్నాయని భావిస్తున్న ప్రభుత్వం.. వాటిని అందిపుచ్చుకోవడానికి ఈ డేటా సిటీ-పై ప్రత్యేక దృష్టి సారించింది. ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విశాఖలో ఐటీ- రంగం అభివృద్ధిని ప్రాధాన్యంగా తీసుకుంది. ఐటీ- మంత్రి లోకేశ్ ఆలోచనలకు అనుగుణంగా 'డేటా సిటీ-' రూపుదిద్దుకోనుంది. విశాఖకు వచ్చే ఐటీ- ఆధారిత కంపెనీలకు డేటా సిటీ-ని కేంద్రంగా చేయాలన్నది ప్రభుత్వ ఆలోచన. విశాఖలో 6 బిలియన్ డాలర్లతో డేటా సెంటర్ ఏర్పాటును ధ్రువీకరిస్తూ ఇన్వెస్ట్ ఇండియా ఎక్స్‌లో పోస్టు చేసింది. దీనిపై కేంద్ర వాణిజ్య మంత్రిత్వశాఖ కూడా అధికారికంగా నిర్ధరించింది. ఒక గిగావాట్ సామర్థ్యంతో ఆసియాలోనే అతిపెద్ద గూగుల్ డేటా సెంటర్ విశాఖలో నిర్మాణం కానుంది. గ్రీన్ ఎనర్జీ వినియోగంతో గేమ్ ఛేంజర్‌గా నిలవనుంది. మూడు సముద్రపు కేబుల్ ల్యాండింగ్ స్టేషన్ల ద్వారా విశాఖలో ఈ కేంద్రం ఏర్పాటు-కానుంది. ముంబయికి రెండు రెట్ల సామర్థ్యంతో రూపుదిద్దుకోనుంది.

# గణేష్ నిమజ్జనం ప్రశాంతంగా జరిగేలా పటిష్ట ఏర్పాట్లు





ఎంపీ డాక్టర్ కడియం కావ్య, సిపి ప్రీత్ సింగ్, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా జిడబ్ల్యూ ఎంసీ కమిషనర్ చాహత్ బాజ్ పాయితో కలిసి నిమజ్జన ప్రాంతాల పరిశీలన

**జై భీమ్ న్యూస్ వరంగల్**

గణేష్ నిమజ్జనం ప్రశాంతంగా జరిగేలా పటిష్ట ఏర్పాట్లు చేయాలని ఎంపీ డాక్టర్ కడియం కావ్య, సిపి ప్రీత్ సింగ్, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదాలు అధికారులను ఆదేశించారు. గురువారం వారు జిడబ్ల్యూ ఎంసీ కమిషనర్ చాహత్ బాజ్ పాయితో కలసి వరంగల్ నగరంలోని చిన్న వడ్డేపల్లి చెరువు తదితర గణేష్ నిమజ్జన ప్రాంతాల్లో చేస్తున్న ఏర్పాట్లను క్షేత్ర స్థాయి లో పరిశీలించి సమర్థవంతంగా నిర్వహించుటకు అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సెప్టెంబర్ 5న నిమజ్జనానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం గణేష్ నిమజ్జమం సులభంగా జరుగుటకు నిమజ్జన ప్రాంతాల్లో బ్యారీకేడింగ్ ను ఏర్పాటు చేయాలని, తగినంత క్రేన్లు, విగ్రహాల నిమజ్జనానికి సరిపోను తెప్పలను సిద్ధంగా ఉంచాలని తెలిపారు. కోట చెరువులో నిమజ్జనం నిషేదించబడినందున చిన్న వడ్డేపల్లి చెరువులో ఎక్కువ విగ్రహాలు వచ్చే ఆస్కారం ఉన్నందున నిమజ్జనం సమయంలో రద్దీని నియంత్రించడం, ప్రజల భద్రత వంటి అంశాలపై దృష్టి సారించాలని అధికారులకు వారు సూచించారు. ఆయా నిమజ్జన ప్రాంతాల్లో శానిటేషన్, తగినంత హై మాస్ట్ లైటింగ్, మంచినీటి సౌకర్యం, ఏర్పాట్లు ఉండేలా చూడాలని జిడబ్ల్యూ ఎంసీ అధికారులను ఆదేశించారు. జిడబ్ల్యూ ఎంసీ, నీటిపారుదల, విద్యుత్, అగ్నిమాపక పోలీసు శాఖల అధికారుల సమన్వయంతో ఎలాంటి అవాంచనీయ ఘటనలు జరుగకుండా చూడాలని అన్నారు. నిమజ్జనం ప్రశాంత వాతావరణం లో జరిగే విధంగా చూడాలని, చెరువులో నీటి మట్టం ఎక్కువగా ఉన్నందున గజ ఈతగాళ్లు అందుబాటు లో ఉండేలా సంసిద్ధం గా ఉండాలని అన్నారు. అధికారులు సమన్వయంతో నిమజ్జన ప్రాంతాలలో ఏర్పాట్లను పూర్తి చేసి విధులను నిర్వర్తించాలన్నారు. నిమజ్జన ప్రదేశాలలో తగిన బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. వాహనాల రాకపోకలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని పేర్కొన్నారు. ఎక్కడ కూడా ఇబ్బందులు తలెత్తకుండా ప్రశాంతంగా నిమజ్జనం జరిగేలా అన్ని చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిడబ్ల్యూఎంసీ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, డీసీపీలు రాయల ప్రభాకర్, షేక్ సలీమా, వరంగల్ సబ్ డివిజన్ ఎస్పి శుభం ప్రకాష్, రెవెన్యూ, జిడబ్ల్యూ ఎంసీ, నీటిపారుదల, విద్యుత్తు, పోలీసు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మ జ్యోతిబాపూలే మహిళా గురుకుల న్యాయ కళాశాలలో లా" అధ్యాపకుల పోస్టులకు ఆహ్వానం

లా కళాశాల ప్రిన్సిపల్ డా. ఎన్.రవి

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

కాజీపేట మండలంలోని సోమిడీలో గల ఎంజేపీ మహిళా న్యాయ కళాశాలలో" లా "సబ్జెక్టులు బోధించుటకు అర్హత కలిగిన అభ్యర్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నారు. ఎల్ఎల్.ఎం లో కనీసం 55 శాతం మార్కులు కలిగిన మహిళ అభ్యర్థులు ఈ పోస్టుకు అర్హులు, లా లో ఫి హెచ్.డి/ నెట్/సెట్ కలవారికి, పూర్వ బోధనా అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడుతుంది. అభ్యర్థులు తమ దరఖాస్తులను సర్టిఫికెట్ జిరాక్స్ కాపీలను కళాశాలలో స్వయంగా కానీ. %ఎయిజ్‌ఎషతీశ్రీఝష- ఎశీశ్రీశ్రీవస్త్రవష్ఝఅబఎఝఎశీఅఝఏస్త్రఝఅశ్రీ.ఎశీఎ% కి మెయిల్ ద్వారా గాని తేది. 05/09/2025 లోపు అందజేయగలరు. అభ్యర్థులకు ఇంటర్వ్యూ మరియు డెమోలు నిర్వహించి వాటిలో వారి ప్రతిభ ఆధారంగా ఎంపిక చేస్తారు. ఎంపిక చేయబడిన అభ్యర్థులు సొసైటీ నిబంధనలకు అనుగుణంగా విధులు నిర్వహించవలసి ఉంటుంది. అని లా కళాశాల ప్రిన్సిపల్ డా. ఎన్.రవి ఒక ప్రకటనలో తెలియజేశారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE Jai Bheem

# కేయూ హాస్టల్స్‌లో "సూక్ష్మ" దోపిడీ

మొదటి పేజీ తరువాయి

సెంట్రలైజ్డ్ అకౌంటుగా మారి పరిపాలన సాగుతుండగా అన్ని విభాగాల సొమ్మంతా నేరుగా హాస్టల్స్ ఆఫీసుకు జమ చేయబడుతూ లెక్క పత్రాలు లేకుండా ఆతరైజేషన్స్ తిరిగి చెల్లించకుండా వచ్చిన సొమ్మంతా అడ్డగోలుగా ఖర్చు చేస్తూ సాధన బిల్లులలో లెక్క లేనంత సొమ్మును లెక్కలు మార్చేస్తున్నారని విద్యార్థులు హెచ్చరిస్తున్నారు.సరుకుల కొనుగోలులో చక్కదనం కాస్త చెత్తదనంగా మార్చేస్తూ చలామణి కొనసాగించడానికి అధికారులు గొప్పతనంగా భావిస్తున్నారని విద్యార్థులు తీవ్రంగా విమర్శిస్తున్నారు.హాస్టల్స్ పాలన అధ్వానంగా మారిపోయి కూలికి పని చేసే ఉద్యోగులు పద్మాక్షి మహిళల హాస్టల్స్ లో కేర్ టేకర్గా,సూపర్వైజర్స్ గా కొనసాగుతూ విద్యార్థినిలు మధ్య రాత్రుల వరకు బయట తిరిగి రావడానికి పూర్తిగా సహకరిస్తున్నారని తద్వారా రెగ్యులర్ ఉద్యోగులు చేయాల్సిన విధులను లంసం,కూలి ఉద్యోగులతో పనిచేయిస్తూ అవినీతికి పరస్పర సహకారం అందించుకుంటున్నారని విద్యార్థులు వాపోతున్నారు.గాడి తప్పిన హాస్టల్ వ్యవహారంపై క్రమశిక్షణ చర్యలు చేపట్టాల్సిన ఉన్నత అధికారులు హాస్టల్స్ పరిస్థితిని గాలికి వదిలేసినట్లుగా విద్యార్థి సంఘాలు పెద్ద ఎత్తున విమర్శిస్తున్నాయి.హాస్టల్స్ లో నాసిరకమైన భోజనం పెడుతూ విద్యార్థిని విద్యార్థులను అనారోగ్యాల పాలు చేస్తున్నారని విద్యార్థులు అనేకసార్లు దర్నాలు చేశారని తెలియజేస్తున్నారు.డ్రైనేజీ వ్యవస్థ,చెత్త, లైట్లు, విద్యుత్తు,నీటి కొరత స్పష్టంగా కనిపిస్తున్నప్పటికిని,అన్ని హాస్టల్స్ విభాగాలలో చెత్తాచెదారం పేరుకుపోయి కుక్కలు ఇతరత్రా క్రిమిసంహారక పురుగులు సంచరిస్తున్నప్పటికీ అధికారుల నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తుందని విద్యార్థులు అంటున్నారు.ఇదంతా కేవలం ఆచార్య మల్లారెడ్డి అనుకూలమైన వ్యక్తులుగా కొనసాగుతున్నందునే లెక్కా పత్రాలు లేకుండా ఆధారాలు లేకుండా ఎంత దోచుకున్న ఎవ్వరు అరిగే నాధుడే లేడనే విధంగా ప్రశ్నించే నాధుడే లేడనే విధంగా కేయూలో పలువురు అధికారుల పాలనలు కొనసాగుతున్నాయని విద్యార్థులు హెచ్చరిస్తున్నారు.వాస్తవానికి 04/2012 నియామక ప్రక్రియను రెండుసార్లు పాలకమండలి రద్దుపరిచి ఉద్యోగాలను తొలగిస్తే తొలగించిన ప్రక్రియలో క్రియాశీలక ప్రధాన పాత్ర పోషించిన గత పాలకమండలి సభ్యుడు మాజీ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ మాజీ రిజిస్ట్రార్ ఆచార్య మల్లారెడ్డి నేటి వరకు వాళ్లకు(నివాసులు,మేఘన రావు,మహేందర్,ఆసిన్ ఇక్బాల్ ) విశ్వవిద్యాలయ సొమ్మును కోట్ల రూపాయలు జీతాలు చెల్లింపజేస్తూ పలు ప్రధాన అధికార పదవులలో కొనసాగిస్తూ విశ్వవిద్యాలయ సొమ్మంతా తొలగించబడ్డ ఉద్యోగులకు జీతాలు చెల్లిస్తూ తనకేం అంటి ముట్టనట్టుగా వ్యవహరిస్తున్నాడని విద్యార్థి సంఘాలు మండిపడుతున్నారు.ఇదంతా తెలిసిన అధికారులు మల్లారెడ్డికి వత్తాసు పలుకుతూ ఉద్యోగాల్లో కొనసాగిస్తూ విశ్వవిద్యాలయ పాలకమండలి నియమాలను పూర్తిగా నిర్వీర్యం చేస్తూ విశ్వవిద్యాలయ సొమ్ముతో విద్యార్థుల పైసలతో చెలగాటలాడుతున్నారని విద్యార్థులు హెచ్చరిస్తున్నారు.గతంలో హాస్టల్ సొమ్మును కసిదీర దోసుకున్న ఇస్తారు అతని ప్రధాన అనుచరుడు నిరంజన్ రెడ్డి లపై కఠినమైన చర్యలు తీసుకోవాలని గతంలో విద్యార్థులు వందలసార్లు ధర్నాలు రాస్తారోకోలు నిరసనలు తెలిపినప్పటికిని కమిటీ వేసి చర్యలు తీసుకోకుండా కమిటీ నివేదికను మాయం చేశారని విద్యార్థులు తీవ్రంగా మండిపడుతున్నారు. హాస్టల్స్ కొనసాగిస్తున్న బిల్లుల విధానాలను టెండర్ల విధానాలను ఖర్చుల విధానాలను అప్పుల విధానాలను రాబడి విధానాలను నిధుల సేకరణ విధానాలను సైబర్ క్రైమ్ అధికారులచే జర్నలిస్టుల సమక్షంలో విచారణ జరపాలని విద్యార్థి సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.అవినీతి లెక్కలు అన్నిటికీ ఆదర్శవంతమైన బిల్లులను జమచేసి సర్దుతున్న హాస్టల్ ఆఫీస్ ఉద్యోగ సిబ్బందిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని విద్యార్థులు డిమాండ్ చేస్తున్నారు.హాస్టల్స్ పై గతంలో వేసిన కమిటీలన్నీ ఉత్తయేన అవి ఏమైపోయాయంటూ చర్యలు ఉండవా అంటూ విద్యార్థులు ఘాటుగా హెచ్చరిస్తున్నారు.అవినీతి అక్రమార్కులంతా విశ్వవిద్యాలయ సొమ్మును దోచుకోవడమే కాకుండా వీసీ కార్యాలయం చుట్టూ కాలర్స్ ఎగరేసుకొని తిరుగుతుండగా విశ్వవిద్యాలయం బాగుపడేది ఎలా అంటూ విద్యార్థులు ప్రశ్నిస్తున్నారు.అవినీతి లెక్కలపై ప్రశ్నిస్తున్న వాళ్లను మానసికంగా ఆర్థికంగా వేధిస్తూ ఉండడమే కాకుండా కుటుంబ సభ్యులలోని మహిళలను విచక్షణారహితంగా తిట్టిస్తూ పబ్బం గడుపుకుంటున్నారని విద్యార్థులు మండిపడుతున్నారు.ఎంత దోచుకున్న ఏం చేసినా మమ్మల్ని అడిగే నాధుడే లేడనే విధంగా అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్న అధికారుల పట్ల విశ్వవిద్యాలయం ఉన్నదధికారులు ఎందుకు చర్యలు చేపట్టడం లేదంటూ విద్యార్థులు నిలదీసి అడుగుతున్నారు.మధ్య రాత్రి వేళ విద్యార్థులు ఓయో రూముల చుట్టూ తిరగడానికి ప్రధాన కారణం నిరంజన్ అని తెలిసినప్పటికీ హాస్టల్ డైరెక్టర్ రెగ్యులర్ ఉద్యోగి హోదాలో కొనసాగిస్తూ తనకు తిరుగు లేదనిపించుకుంటున్నారని విద్యార్థులు తీవ్రంగా విమర్శిస్తున్నారు.చాలా బాగా పనిచేస్తాడని కితాబిస్తూ హాస్టల్స్ సొమ్మును దోచుకోవడంలో రాటు తేలుతున్నారన్నారు.పేడ్ బై మీ అనే కొత్త రకం బిల్లుల దందా కొనసాగడానికి కారణమేవరని సూటిగా అడుగుతున్నారు.డైరెక్టర్ ఆగడాలకు నిరంజన్ డైరెక్షన్ అద్భుతంగా ఉందని హాస్టల్ పాలనను విద్యార్థిని విద్యార్థుల పరిపాలనను గాలికి వదిలేసిన అడిషనల్ డైరెక్టర్స్ ఎక్కడ అంటూ వాళ్ళ హోదాను కూడా నిరంజన్ తో భర్తీ చేస్తూ తిరుగులేని స్థాయిలో హాస్టల్ దోపిడిని కొనసాగిస్తున్నారని విద్యార్థులు తీవ్రంగా మండిపడుతున్నారు.50 సంవత్సరాల పైబడిన రెగ్యులర్ ఉద్యోగిని మహిళా హాస్టల్స్ కేర్ గా సూపర్వైజర్స్ గా కొనసాగించాల్సింది పోయి గతంలో లెక్కలేనన్ని నిందలు ఉన్న ఇస్తారు ప్రధాన శిష్యుడైన నిరంజన్ ను మహిళా హాస్టల్స్ ఇన్చార్జిగా కొనసాగించే విధానానికి తెరలేపారు అంటేనే అవినీతి, అక్రమాలు వ్యసనాలను, పెంపొందించడానికి సంక్లిష్టంగా అర్థమయిపోయిందంటూ విద్యార్థులు చీదరించుకుంటున్నారు.సెల్ఫ్ చెక్కులు రూల్స్ కు విరుద్ధమని తెలిసినప్పటికిని అడ్వాన్సులు ఎప్పటికప్పుడు క్లియర్ చేస్తూ ఆడిట్ విధానాలను సరి చేయాల్సిన ఫైనాన్స్ ఆడిట్ అధికారులు అన్నిటినీ సర్దిపుచ్చుతూ తప్పుడు బిల్లులను సైతం అనుమతిస్తూ హాస్టల్ దోపిడీకి సహకరిస్తున్నారని విశ్వవిద్యాలయంలో జోరుగా చర్చ సాగుతుంది.2023 బడ్జెట్ లెక్కల ఆధారంగా హాస్టల్ ఆఫీస్ సంవత్సరం వారి బడ్జెట్ను ఈసీలో ఆమోదం తెలిపిన తర్వాతనే హాస్టల్స్ నిధులు హాస్టల్స్ ఎస్టిమేషన్ బడ్జెట్ లో నుంచి ఖర్చు చేయాలని పరిపాలన భవనం నుండి సర్కులర్ విడుదలైనప్పటికిని వాటన్నిటిని పట్టించుకోకుండా అన్ని విభాగాల నుండి ముఖ్యంగా ప్రిన్సిపాల్ కార్యాలయం నుండి ఎక్కువ మొత్తంలో సొమ్మును రాబట్టుకుంటూ విచ్చలవిడిగా ఖర్చు చేసి నిధులన్నీ గైబు చేస్తూ దోచుకుంటున్నారని విద్యార్థులు మండిపడుతున్నారు. ఇదంతా ఆచార్య మల్లారెడ్డి అండతోనే కొనసాగుతుందని సెంట్రలైజ్డ్ అకౌంట్స్ కు జనరల్ బిల్స్ ఆమోదం ఎంత మోసమో స్పష్టంగా తెలిపోతుంది.అధికారులకు నచ్చిన అధికారులు ఎంత అవినీతికి పాల్పడిన రవ్వంత చర్యలు తీసుకోకపోవడం వల్ల కేయూలో అవినీతి దోపిడీ హద్దులు లేకుండా పోతుందని విద్యార్థులు తీవ్రంగా హెచ్చరిస్తున్నారు.ఆచార్య మల్లారెడ్డి పై ఇస్తారు,రాజకుమార్ నిరంజన్ పై సైబర్ క్రైమ్ టాస్క్ ఫోర్స్ లాండ్ ఆర్డర్, ఏసీబీ, అధికారులైన ఏసీపీ స్థాయి లాంటి అధికారులచే పత్రిక విలేకరుల సమక్షంలో క్షేత్రస్థాయి విచారణ కొనసాగించి అవినీతి లెక్కలు అన్నిటిని బయటకు లాగాలని తద్వారా కేయూ ఉన్నతాధికారులైన వీసి రిజిస్ట్రార్ ప్రిన్సిపాల్ వాళ్ల వాళ్ల నిజాయితీని కనపరచాలన్నారు.వాస్తవానికి కేయూలో వీసి, రిజిస్ట్రార్ ,ప్రిన్సిపాల్,అవినీతికి ఏమాత్రం ఆస్కారం లేని అధికారులుగా కొనసాగుతూ వాళ్ల కింది శాఖలలో జరుగుతున్న ఆకాశమంత అవినీతి దోపిడిని మాత్రం అడ్డుకట్టవేయడంలో, అరికట్టడంలో, నియంత్రించడంలో, నిర్మూలించడంలో, చర్యలు చేపట్టడంలో ,అధికార దుర్వినియోగాన్ని పసిగట్టడంలో, అవినీతి లెక్కలను కనుగొనడంలో, దొంగ బిల్లులను చేదించడంలో,సెల్ఫ్ చెక్కులపై చర్యలు తీసుకోవడంలో,అడ్వాన్సులను తప్పుడుగా చిత్రీకరిస్తూ బిల్లులను లబ్ధి పొందడంలోజరుగుతున్న ప్రతి మోసాన్ని పసిగట్టడంలో, చేదించడంలో చర్యలు చేపట్టడంలో పూర్తిగా విఫలమైనారని విశ్వవిద్యాలయంలోని సంఘాలన్నీ ఏకమై ముక్తకంఠంతో మొత్తుకుంటున్నారు.ఆచార్య మల్లారెడ్డి రిజిస్ట్రార్ గా కొనసాగిన సమయంలో అక్రమంగా కల్పించిన అధికార పదవుల ఆర్డర్స్ పై విచారణ జరిపించాలని విద్యార్థులు విశ్వవిద్యాల సమాజం డిమాండ్ చేస్తుంది.గత వీసి చివరి రెండు మాసాలలో ఆచార్య మల్లారెడ్డి రిజిస్ట్రార్ గా కొనసాగుతూ సుమారుగా 70 కి పైగా అక్రమ ఆర్డర్స్ తీసినట్లుగా చరిత్ర ఆధారాలు వెల్లడిస్తున్నప్పుడు వాటిని బయటకు తీసి కఠినమైన చర్యలు చేపట్టాలని విద్యార్థి సంఘాలు డిమాండ్ చేస్తున్నారు.హాస్టల్స్ చైర్మన్ వైస్ చైర్మన్ హోదాలో ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్,అదే తరహాలో కేయూ పాలకమండలి సభ్యులు కనీసం హాస్టల్స్ పరిస్థితిలను కనులెత్తైనా చూడడం లేదని విద్యార్థి సంఘాలు వాపోతున్నారు.హాస్టల్స్ డైరెక్టర్ రాజకుమార్ సుమారు 15 నెలలుగా కొనసాగించిన హాస్టల్స్ నిధుల లెక్కల ఆధారాలను టెండర్స్ రూపంలోని ఆధారాలను నిధుల సేకరణ రాబడి ఖర్చు మిగులుబాటు అప్పులను పూర్తి ఆధారాలతో హాస్టల్స్ చైర్మన్ హాస్టల్స్ వైస్ చైర్మన్, ప్రిన్సిపల్ కార్యాలయంలోని నోటీస్ బోర్డులో పొందుపరిచి హాస్టల్స్ నిజాయితీని విశ్వవిద్యాలయానికి చూపించాలని విద్యార్థులు డిమాండ్ చేస్తున్నారు.హాస్టల్స్ లో అమ్మాయిల సమయపాలన మధ్య రాత్రి వరకు ఫస్ట్ గేట్ బయట ప్రాంతాలను సందర్శిస్తుండడం హాస్టల్స్ నియమాలకు విరుద్ధమని తెలిసినప్పటికిని పద్మాక్షి హాస్టల్స్ కు నిరంజన్ రెడ్డిని తీసుకొచ్చిందే దానికోసమని విద్యార్థులు తీవ్రంగా హెచ్చరిస్తున్నారు.అధికారుల నిలువు దోపిడీకి పూర్తి సహకారం అందిస్తున్న హాస్టల్ సిబ్బందిని,హాస్టల్స్ ఉద్యోగులపై చర్యలు తీసుకోవాలని విద్యార్థులు హెచ్చరిస్తున్నారు.అన్ని ప్రభుత్వ విభాగాలలో అడ్వాన్సుల రూపంలో సెల్ఫ్ చెక్కుల రూపంలో విశ్వవిద్యాలయ సొమ్మును వాడకంలో కొనసాగిస్తున్న అధికారులందరిపై తక్షణమే చర్యలు చేపట్టే విధంగా కమిటీలు వేసి నిజాయితీని కనపరచుకోవాలని వీసి రిజిస్ట్రార్ ప్రిన్సిపాల్ లకు విద్యార్థులు సవాల్ విసురుతున్నారు.







జంతు శాస్త్రంలో "జలగ" అతి త్వరలో..
మరో సంచికలో త్వరలో..

# సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి

**జై భీమ్ న్యూస్ జనగాం**

స్టేషన్ ఘనపూర్ పట్టణ కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలను మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల పరిసరాలను,హాస్టల్ భవనాలను,కిచెన్,వాటర్ ప్లాంట్ లను ఎమ్మెల్యే పరిశీలించారు. పాఠశాల పరిసరాలు,టాయిలెట్స్ సరిగా లేకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే టాయిలెట్స్, డ్రైనేజి, స్ట్రీట్ లైట్స్ మరమ్మతులకు ప్రతిపాదనలు సిద్ధం చేసి పనులు పూర్తి చేయాలనీ సంబందింత అధికారులను ఆదేశించారు. నిరంతరాయంగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, సీజన్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మంచినీరు కలుషితం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని, విద్యార్థులకు అందించే భోజనంలో నాణ్యత ప్రమాణాలు



పాటించాలని అన్నారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడి ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు ఎలాంటి సమస్యలు తనకు చెప్పాలని సూచించారు. మీకు అన్ని రకాల వసతులు కల్పించే బాధ్యత నాదని, దానికి మీరు చేయాల్సింది బాగా చదివి మంచి మార్కులు తెచ్చుకోవాలని అన్నారు. ఆదిశగా ఉపాధ్యాయులు ప్రతీ విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు.



విద్యార్థులు మంచి మార్కులతో ఉత్తిర్ణులు అయ్యే విధంగాఎప్పటికప్పుడు ప్రోత్సాహించాలని అన్నారు. ఇంటర్ విద్యార్థులు ఎన్ఐటి, ఐఐటిలలో సీట్లు సాధించేలా శిక్షణ అందించాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డివో వెంకన్న, పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, ఇతర విద్యా శాఖ అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సత్వరంగా విద్యుత్ పునరుద్ధరణ చర్యలు: సిఎండి

**హైదరాబాద్,ఆగస్ట్28(జై భీమ్ న్యూస్):**

వరద ప్రభావిత ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా పునరుద్ధరణ పనులు వేగంగా చేస్తున్నామని టీజీఎన్‌పీడీసీఎల్ సంస్థ సీఎండీ వరుణ్‌రెడ్డి తెలిపారు. కామారెడ్డి, ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్ జిల్లాల్లో పలుచోట్ల విద్యుత్ స్తంభాలు కూలాయన్నారు. 21 ట్రాన్స్‌ఫార్మర్లు దెబ్బతినగా.. 17 పునరుద్ధించినట్లు-చెప్పారు. వరద నీటిలో 86 ట్రాన్స్‌ఫార్మర్లు మునిగాయని తెలిపారు. విద్యుత్ సరఫరా నిలిచిన గ్రామాలకు సిబ్బంది వెంటనే వెళ్తున్నారు. విద్యుత్ పునరుద్ధరణకు బ్రేక్‌డౌన్ బృందాలు సిద్ధంగా ఉన్నాయి. విద్యుత్ సిబ్బంది అవిశ్రాంతంగా పనిచేస్తున్నారు. ఒక్క ఉద్యోగి కూడా సెలవుపై వెళ్లొద్దని ఆదేశించామని తెలిపారు.

# ఇద్దరకి కారుణ్య నియామకాలు

## పత్రాలు అందించిన మంత్రి పొంగులేటి






**హైదరాబాద్,ఆగస్ట్28(జై భీమ్ న్యూస్):**

సమాచార పౌర సంబంధాల శాఖలో కారుణ్య నియామకాల క్రింద ఇద్దరికీ జూనియర్ అసిస్టెంట్ గా నియమక పత్రాలను రాష్ట్ర రెవిన్యూ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అందచేశారు. టి.రోహన్ కుమార్ కు రంగారెడ్డి జిల్లా కార్యాలయంలో పోస్టింగ్ ఇచ్చారు. అదే విధంగా కుమారి ఎస్.ప్రియాంక కు జూనియర్ అసిస్టెంట్ గా పోస్టింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఇద్దరికి రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి గురువారం సచివాలయంలో కారుణ్య నియామకాల పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సమాచార పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ సి.హెచ్.ప్రియాంక పాల్గొన్నారు.

# నగరంలో ప్రధాన కూడలిలల్లో వర్షపు నీరు నిల్వకుండా చర్యలు తీసుకోని ట్రాఫిక్ కు అంతరాయం లేకుండా చెయ్యాలి

**జై భీమ్ న్యూస్ హన్మకొండ**

భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్ట్ సిపిఎం హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 1వ తేదీ నుండి ప్రజాస్థానిక సమస్యల పరిష్కారం కోరుతూ ప్రతి డివిజన్ లో బృందాలుగా ఏర్పడి సమస్యలను వెలుగులోకి తీసుకొస్తున్న పరిస్థితి లో భాగంగా 30డివిజన్ పబ్లిక్ గార్డెన్ గ్రంథాలయం మెయిన్ కూడలి లో నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఎం హనుమకొండ జిల్లా కమిటీ సభ్యుడు మంద సంపత్ మాట్లాడుతూ పెద్ద ఎత్తున వర్షం నీటితో రాకపోకలకు అనేక రకాల ఇబ్బందులకు గురవుతున్నారు. అనీ గ్రంథాలయం పబ్లిక్ గార్డెన్ అనేది ప్రజలు ఎక్కువ సంఖ్యలో సుమారుగా 1000 మంది మెయిన్ కూడలిలో ఎప్పటికప్పుడు ఉండే పరిస్థితి వీ చక్ర వాహనాలు మరియు టూవీలర్ నడుచుతూ తిరిగే వారి సంఖ్య ఎక్కువ కావడం వలన వీరితోపాటు మెయిన్ రోడ్డు ఆర్టీసీ, బస్సులు హైదరాబాదు, కరీంనగర్, మెయిన్ బస్టాండ్ ఎక్కువమంది జనసాంద్రతతో పాటు లైబ్రరీలో పీజీలు డిగ్రీలు చేసే పిల్లలు అక్కడికి రావడం మెయిన్ కూడలి కావడం వలన అనేక రకాల ఇబ్బందులకు గురవుతున్నారని అలాగే వర్షం కురిస్తే చిన్న వర్షం కురిసిన పెద్ద ఎత్తున నీరు నిలిచే పరిస్థితి ఎక్కువగా ఉంటుంది ఇక్కడి నుండి అనేకమంది ప్రభుత్వ ఉద్యోగులు మున్సిపాలిటీ అధికారులు వారి యొక్క ఆఫీస్ కూడా ఇక్కడ నుండే వెళ్లే పరిస్థితి ఇలాంటి ముఖ్యమైన కూడలిలో ఇలా ఉండడం నగర కార్పొరేషన్ ఏ ఈ డీల వైపల్యం తప్ప ఇంకొకటి కాదు అని ఆయన అన్నారు అదేవిధంగా 30 డివిజన్ లోని మెయిన్ కూడలి లలో బస్టాండ్, బాలసముద్రం లావణ్య హాస్పిటల్, మూలవద్ద , రెడ్ బస్ క్యాంటీన్, వద్ద, ఏకశిలా పార్క్ రోడ్డు ప్రాంతం, బాలసముద్రం కమేల సైడ్ డ్రైన్ ప్రతి మెన్ కూడలిలో రోడ్లు ఇరువైపులా లోతంటూ ప్రాంతంగా ఉండడం వలన సంవత్సరాల తరబడి ఈ సమస్యలు అధికార దృష్టిలో ఉన్నప్పటికీ పట్టించుకోకపోవడం సరైనది కాదని ఆయన డిమాండ్ చేశారు ఒకవేళ ఈ యొక్క సమస్యల పరిష్కారం కోసం చేయని యెడల భవిష్యత్తులో ఆందోళన పోరాటాలని ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు ఈ యొక్క కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు మంద మల్లేశం చూడపాక రాజేందర్, ఆలకుంట మల్లయ్య, పాపయ్య,లవ్ కుమార్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.



# జిల్లాకు 500 మెట్రిక్ టన్నుల యూరియా రాక




**రైతులకు సమృద్ధిగా అందనున్న యూరియా**
**రైతులకు యూరియా కొరత లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలి**
**ముందస్తు ప్రణాళికతో జిల్లాలోని రిజర్వాయర్‌లకు జలకళ**

**జై భీమ్ న్యూస్ జనగాం**

రైతులకు యూరియా పంపిణీలో ఎలాంటి ఇబ్బదులు తలేత్తకుండా అధికారులు ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు. జనగామ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ తో కలిసి ఎమ్మెల్యే కడియం శ్రీహరి రైతులకు యూరియా సరఫరా, సాగు నీటిపై సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ జిల్లాలో యూరియా కొరత లేకుండా రైతులకు సకాలంలో యూరియా అందించడంలో అధికారులు ప్రణాళిక బద్ధంగా తీసుకుంటున్న చర్యలు ప్రశంసనీయమని అన్నారు. సాగునీరు ను రైతులకు అందించడంలో ముందస్తు ప్రణాళిక చేపట్టడంతో చుక్క నీరు కూడా వృధా కాలేదని ఇకపై కూడా రిజర్వాయర్ల నీటి మట్టాన్ని, భద్రతను పర్యవేక్షిస్తూ చివరి ఆయకట్టుకు నీరు అందించేందుకు అధికారులు కృషి చేయాలని అన్నారు. రైతులకు సరఫరా చేస్తున్న యూరియాను పకడ్బందీగా పంపిణీ చేసేందుకు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని, ఆన్లైన్ విధానం ద్వారా భూముల వివరాలు తోపాటు రైతులకు అందజేస్తున్న యూరియాను తప్పనిసరిగా నమోదు చేయాలని సూచించారు. జిల్లాలో యూరియా స్టాక్ పాయింట్ కొరకు అవకాశాలు ఉన్నందున ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు తయారు చేసి పంపించాలని తెలిపారు. స్టేషన్ ఘనపూర్ పట్టణ కేంద్రంలోని బాలుర సాంఘిక సంక్షేమ వసతి గృహాన్ని అధికారులు సందర్శించి త్రాగునీరు సరఫరా, మరుగుదొడ్ల నిర్మాణం, భవన మరమ్మతులకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కు సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బెన్షా లోమ్, ఆర్డీఓ వెంకన్న, జిల్లా వ్యవసాయ శాఖ అధికారిణి అంబికా సోనీ, నీటిపారుదల శాఖ ఎస్ ఈ సుధీర్, నవాబ్ పేట, అశ్వరావు పల్లి, స్టేషన్ ఘనపూర్ డి.ఈ లు సునీల్ కుమార్, రవికుమార్, సంపత్, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నెక్కొండలో మహిళా కానిస్టేబుళ్లు నైట్ పెట్రోలింగ్ విధులు




**మహబూబాబాద్ జిల్లా (నెక్కొండ) జై భీమ్ న్యూస్**

అన్ని రంగాల్లో పురుషులతో సమానంగా దూసుకెళ్తున్న మహిళలు పోలీస్ శాఖలో తమదైన శైలిలో భద్రత చర్యల్లో పాల్గొంటూ ప్రత్యేకత చాటుకుంటున్నారు. ఇప్పటివరకు పోలీస్ స్టేషన్లో రిసెప్షనిస్టులుగా, మహిళా ప్రజాప్రతినిధులకు, జాతరలలో రక్షణ పరంగా విధుల్లో పాల్గొనేవారు. వరంగల్ సిపి ఆదేశాలతో నెక్కొండ మండల పోలీస్ అధికారులు చేపట్టిన నైట్ పెట్రోలింగ్ లో మహిళా కానిస్టేబుల్ లను భాగం చేయాలని ఆదేశాలు జారీ చేయడంతో మండలంలోని వివిధ గ్రామాలు మండల కేంద్రాల్లో నైట్ మహిళా కానిస్టేబుల్ తో నైట్ పెట్రోలింగ్ చేయించడం జరిగింది. పురుష కానిస్టేబుల్ లకు దీటుగా మేము సైతం అంటూ మహిళా కానిస్టేబుల్ అజ్మీర సరిత ఆధ్వర్యంలో నైట్ పెట్రోలింగ్ చేయడం మండలంలో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం మండలంలోని వివిధ గ్రామాల్లో జరుగుతున్న గణపతి నవరాత్రి ఉత్సవాల్లో మహిళల భద్రతకు మహిళా కానిస్టేబుల్ నైట్ పెట్రోలింగ్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పలువురు భావిస్తున్నారు పోలీసులు చేపట్టిన వినూత్న కార్యక్రమాన్ని స్వాగతిస్తున్నట్లు ప్రజలు చెబుతున్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించాలి

**డెమో ఈదురు అనిల్**




**వరంగల్ జై భీమ్ న్యూస్**

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు ఆదేశాలను సార ప్రాకారము డిప్యూటీ డెమో ఈదురు అనిల్ కుమార్ పిపి యూనిట్ నర్సంపేట, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం చెన్నారావుపేట మండలంలో ఆరోగ్య ఉపకేంద్రం జల్లిలోనీ బోడతండ డెంగ్యూ పాజిటివ్ ఏరియాలో పర్యటించి అవగాహన కల్పించినారు. సీజన్కు అనుకూలంగా సంక్రమిత వ్యాధులు మలేరియా, ఫైలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా, మెదడు వాపు, నీళ్ల విరోచనాలు, బంక విరోచనాలు, రక్త విరేచనాలు, జ్వరం మొదలగు వ్యాధులు వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుంది. కాబట్టి ప్రజలు వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత పాటించాలని కలుషితము గాని ఆహారము, నీరు తీసుకోవాలని తెలిపినారు. దోమలు పుట్టకుండా, పెరగకుండా తగు జాగ్రత్తలు తీసుకొని వ్యాధులకు గురికాకుండా ఉండాలన్నారు. గ్రామంలో డెంగీ వ్యాధితో బాధపడుతున్న వ్యక్తి ఇంటికి వెళ్లి తగిన సూచనలు చేశారు. సిబ్బంది సహాయముతో ఇండోర్ స్ప్రే, అవుట్ డోర్ స్ప్రే పరిశీలించడం జరిగినది. ప్రజలకు ఎలాంటి ఆరోగ్య సమస్యలు వచ్చిన వైద్య సిబ్బందికి తెలిపి, వారి సహాయం ద్వారా తగిన పరీక్షలు, చికిత్సలు తీసుకొని ఆరోగ్యవంతమైన జీవితము గడపాలని కోరారు. వైద్య ఆరోగ్యశాఖ వివిధ శాఖల సమన్వయంతో పనిచేస్తూ ప్రజల ఆరోగ్యం పై అవగాహన కల్పిస్తూ అవసరమున్న వారికి తగిన సేవలందిస్తున్న మాని తెలిపారు. వర్షాకాలంలో గర్భిణీ స్త్రీలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా వైద్య ఆరోగ్య శాఖలోని సిబ్బంది వారికి ముందుగా అవగాహన కల్పించి అవసరమున్న వారిని తప్పకుండా ప్రభుత్వ ఆసుపత్రులలో చేరవేయాలని సూచించారు గర్భిణీ స్త్రీలకు అందించే సేవలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డెమో అనిల్ కుమార్, సబ్ యూనిట్ ఆఫీసర్ నంద, హెల్త్ ఎడ్యుకేటర్ వసంత, ఆరోగ్య కార్యకర్తలు కవిత, శివాజీ, లలిత, ఆశ కార్యకర్తలు సునీత, లలిత, పద్మ, రేణుక, రాధా, గాయత్రి తదితరులు పాల్గొన్నారు.

## మూసీలో పడి వ్యక్తి గల్లంతు

**హైదరాబాద్,ఆగస్టు 28(జై భీమ్ న్యూస్) :**

రంగారెడ్డి, హైదరాబాద్ లో కురుస్తున్న వర్షాలకు మూసీ నది ఉధృతంగా ప్రవహిస్తోంది. ఇలాంటి పరిస్థితుల్లో ఒక వ్యక్తి మూసీ నదిలో పడి గల్లంతవ్వడం కలకలం రేపింది. గురువారం సాయంత్రం మూసీనదిలో పడిపోవడంతో ప్రమాదం చోటు-చేసుకుంది. చాదర్‌ఘాట్ శంకర్‌నగర్ దగ్గర జరిగింది ఈ ఘటన. సలీం అనే వ్యక్తి ప్రమాదవశాత్తు మూసీ నదిలో పడిపోవటం కలకలం రేపింది. స్థానికుల సమాచారంతో పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. గల్లంతైన సలీం కోసం హైడ్రా, బృందాలు గాలిస్తున్నాయి. ఘటనా స్థలానికి స్థానికులు పెద్ద ఎత్తున చేరుకున్నారు. కుటు-ంబ సభ్యులు ఆందోళనకు గురవుతున్నారు. ఇప్పటి వరకు వ్యక్తి ఆచూకీ దొరకలేదు. రాత్రి సమీపిస్తుండటంతో గాలింపు చర్యలకు ఇబ్బంది కలిగే అవకాశం ఉంది.

## కామారెడ్డి జిల్లాలో వరద పరిస్థితిపై జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క టెలికాన్ఫరెన్స్



**హైద్రాబాద్ జై భీమ్ న్యూస్**

కామారెడ్డి జిల్లాలో వరద పరిస్థితులపై జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కర్, కలెక్టర్, ఎస్పీతో పాటు అన్ని విభాగాల జిల్లా అధికారులు పాల్గొన్నారు. అధికారులు జిల్లాలోని వర్షాల తీవ్రత, వరద ఉధృతి, నష్టపరిస్థితులపై మంత్రికి వివరాలు అందించారు. వర్షం తగ్గుముఖం పట్టినప్పటికీ, ఎలాంటి అప్రమత్తత లోపం జరగకుండా చూడాలని మంత్రి సీతక్క స్పష్టం చేశారు. వర్షం పూర్తిగా ఆగే వరకు సహాయక చర్యలు నిరంతరం కొనసాగించాలని ఆదేశాలు జారీ చేశారు.

**మంత్రి సీతక్క ఆదేశాలు..**

ప్రభావిత ప్రాంతాల్లో అధికారులు ప్రత్యక్ష పర్యటనలు నిర్వహించాలి. లోతట్టు ప్రాంతాల ఇళ్లను పరిశీలించి, నీరు చేరిన ఇళ్లలోని ప్రజలను వెంటనే పునరావాస కేంద్రాలకు తరలించాలి. నీటి ముంపు ఉన్న ఇళ్ల నుంచి నీరు బయటికి పంపే చర్యలు చేపట్టాలి. విద్యుత్, వ్యవసాయ, మంచినీటి సరఫరా, పంచాయతీరాజ్ శాఖలు తక్షణం నష్టాన్ని అంచనా వేసి నివేదిక ఇవ్వాలి. అధికారులు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండి ప్రజలకు మనోధైర్యం కల్పించాలి. గ్రామాల్లో శానిటేషన్ పనులను వేగవంతం చేసి వ్యాధులు వ్యాప్తి చెందకుండా చూడాలి. వాగులు, చెరువుల వద్దకు ప్రజలు వెళ్లకుండా నియంత్రణ చర్యలు చేపట్టాలి. ముంపు ప్రభావిత ప్రాంతాల్లో ముందస్తు హెచ్చరికలు జారీ చేసి ప్రజలను అప్రమత్తం చేయాలి. ఎక్కడా ప్రాణ నష్టం జరగకుండా అత్యంత జాగ్రత్తలు పాటించాలి. వాతావరణం అనుకూలించగానే స్వయంగా జిల్లాలో పర్యటించి పరిస్థితులను సమీక్షిస్తానని మంత్రి సీతక్క హామీ ఇచ్చారు.

## గణపతి మండపాలకు క్యారం బోర్డులను పంపిణి చేసిన ఎమ్మెల్యే నాయిని

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**




టిపిసిసి సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శి, వరంగల్ పార్లమెంట్ ఇంచార్జి మొహమ్మద్ ముస్తాక్ నేహాల్ ఆధ్వర్యంలో గణపతి నవ రాత్రి ఉత్సవాల సందర్భంగా గురువారం బాలసముద్రం వరంగల్ పశ్చిమ నియోజకవర్గ క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గౌరవ వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి చేతుల మీదుగా డివిజన్ కు రెండు చొప్పున గణపతి మండపాలకు క్యారమ్ బోర్డులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు బత్తిని శ్రీనివాస్ రావు, టిపిసిసి ప్రధాన కార్యదర్శి ఈ.వి. శ్రీనివాస్ రావు, సోషల్ మీడియా నాయకులు రోషన్ గైక్వాడ్ తదితరులు పాల్గొనారు.

## మడిపల్లి గ్రామంలో కరంట్ షాక్‌తో రెండు గోర్లు మృతి

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**



వర్ధన్నపేట నియోజకవర్గం హసన్ పర్తి మండల పరిధిలోగల మడిపల్లి గ్రామానికి చెందిన జక్కుల సదానందం యాదవ్ తండ్రి కొమురయ్య గత 30 సంవత్సరాలుగా గొర్ల కాపరిగా జీవనం సాగిస్తున్న ఈ రైతువి రెండు గోర్లు బుధవారం ప్రమాదవాశత్తు ట్రాన్స్ ఫార్మర్ యొక్క ఎర్త్ వైర్ తగిలి కరెంట్ షాక్ తో మృత్యువాత పడ్డాయి. ఈ విషయం తెలుసుకున్న విద్యుత్ శాఖ సిబ్బంది సంఘటన స్థలాన్ని పరిశీలించడం జరిగింది.

## ఆరోగ్య ఉప కేంద్రాల ఆకస్మిక తనిఖీలు చేసిన డిఎంహెచ్ఓ అప్పయ్య




**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఏ. అప్పయ్య గురువారం కడిపికొండ పిహెచ్సి పరిధిలోని బట్టుపల్లి ఆరోగ్యఉపకేంద్రాన్ని సందర్శించారు. అక్కడ అందుతున్నటువంటి సేవలు, ఉప కేంద్ర భవన నిర్మాణానికి సంబంధించి వివరాలు తెలుసుకోన్నారు. ప్రసూతి అనంతర సేవలు ఎలా అందుతున్నాయో తెలుసుకోవడానికి హై రిస్క్ ప్రెగ్నెన్సీ ఉండి జీఎంహెచ్ గవర్నమెంట్ హాస్పిటల్లో నార్మల్ డెలివరీ అయిన రేణిగుంట్ల శ్రావణి గారిని సందర్శించి సిస్టర్లు ఆశాలు అందిస్తున్న ప్రసవానంతర సేవలు వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం గ్రామంలో ఫీవర్ సర్వే ,డ్రైడే కార్యక్రమం సంబంధించిన వివరాలను పరిశీలించారు. గవర్నమెంట్ లో బీపీకి 75, డయాబెటిస్ 48 మంది చికిత్స తీసుకుంటున్నట్లు సిబ్బంది తెలియజేశారు. ఎన్.సి.డి రీ స్క్రీనింగ్ నిర్వహించాలని, బిపి డయాబెటిస్ తో బాధపడుతున్న వారికి ప్రైవేట్ నుంచి గవర్నమెంట్ కు మళ్ళించాలని, ఏ.ఎన్.సి రిజిస్ట్రేషన్లు టార్గెట్ అనుగుణంగా చేయాలని, ఉప కేంద్ర ఓపి, స్టాక్, బాలింతలకు అందుతున్న సేవలు, వయవృద్ధులకు అందుతున్నటువంటి సేవలు పరిశీలించడమైనది. అనంతరం గవర్నమెంట్ సివిల్ డిస్పెన్సరీ కాజీపేటను సందర్శించి అందులో అందుతున్నటువంటి ఓపి సేవలు మరియు ఫార్మసీ, ఉద్యోగుల హాజరు పరిశీలించడం జరిగింది. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వెంట డా. జయ కృష్ణ, హెల్త్ విజిటర్ పద్మజ, హెల్త్ అసిస్టెంట్ ఫిమేల్ పద్మజ, సుశీల, సల్మా, జిసిడి సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొనడం జరిగినది.

# అంతర్గత రోడ్లు, డివైడర్, కల్వర్టు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే నాగరాజు, మేయర్ సుధారాణి





వన మహోత్సవంలో భాగంగా మొక్కలు నాటిన ఎమ్మెల్యే నాగరాజు, మేయర్ సుధారాణి

**జై భీమ్ న్యూస్ వరంగల్**

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ (జి.డబ్లు.ఎం.సి) 43వ డివిజన్ మామునూరు పరిధిలోని ఎంఎటి కార్యాలయం (ఎం. టి ఆఫీస్) నుంచి పోలీస్ ట్రైనింగ్ కాలేజ్ గేటు వరకు మరియు సిసి రోడ్ మరియు కల్వర్టు నిర్మాణం సుమారు రూ. 86 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న సిసి రోడ్ డివైడర్ పనులకు నేడు నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి తో కలిసి ముఖ్య అతిథిగా హాజరై శంకుస్థాపన చేసిన గౌరవ వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి లి కేఆర్ నాగరాజు. తొలుత వన మహోత్సవంలో భాగంగా పీటీసీ లో నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి, పీటీసీ ప్రిన్సిపాల్ పూజ తో కలిసి మొక్కలను నాటిన ఎమ్మెల్యే నాగరాజు. తదనతరం పీటీసీ పరిపాలన భవనం నందు సుమారు 86 లక్షల రూపాయలు నిధులు మంజూరు చేయించి పనులు చేపిస్తున్న సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు, మేయర్ సుధారాణి, కార్పొరేటర్ ను ఘనంగా సన్మానించిన పిటిసి ప్రిన్సిపాల్, పోలీస్ అధికారులు తదితరులు. అనంతరం ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ:. "మామునూరు పరిధిలో ప్రజలకు భద్రతతో కూడిన, ప్రామాణిక రవాణా సదుపాయాలు అందించాలనే లక్ష్యంతో ఈ సిసి రోడ్ డివైడర్ నిర్మాణం చేపట్టడం జరుగుతోంది. ట్రాఫిక్ భద్రత పెరగడం, ప్రమాదాల నివారణ జరగడం, ప్రజలకు సౌకర్యవంతమైన ప్రయాణ మార్గం అందించడం ఈ ప్రాజెక్టు ప్రధాన ఉద్దేశ్యం. ప్రజల అభివృద్ధికి, శాశ్వత సదుపాయాల ఏర్పాటు కోసం నేను ఎల్లప్పుడూ కృషి చేస్తాను," అని పేర్కొన్నారు. ఈ పోలీస్ ట్రైనింగ్ సెంటర్ కు నాకు చాలా అవినాభావ సంబంధం ఉందని నేను గతంలో పోలీస్ అధికారిగా ఎస్సై నుండి సిపి వరకు అంచలంచెలుగా ఎదుగుతూ ముందుకు వచ్చాను నాకు పోలీస్ కష్టా, నష్టాలు ఇబ్బందులు అని నాకు తెలుసు కాబట్టే మీకు కావలసిన మౌలిక సదుపాయాలు అన్ని అలాగే పీటీసీ ప్రిన్సిపాల్ పూజ సూచన మేరకు వాటర్ ట్యాంక్, ఓపెన్ జిమ్, అంతర్గత రోడ్లు ఒక్కటి ఒక్కటిగా పూర్తి చేయించే బాధ్యత నాది అన్నారు. "ప్రతి ఒక్కరూ తన వాతావరణాన్ని కాపాడాలనుకుంటే మొక్కలు నాటడం తప్పనిసరి. ప్రకృతిని ప్రేమించాలంటే పచ్చదనాన్ని పెంపొందించాల్సిన అవసరం ఉంది" అని పేర్కొన్నారు. పరిసరాలను పచ్చగా ఉంచేందుకు ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్కను నాటి, దాన్ని సంరక్షించాలని ఎమ్మెల్యే నాగరాజు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పీటీసీ ప్రిన్సిపాల్ పూజ, స్థానిక కార్పొరేటర్ ఈదురు అరుణ, స్థానిక ప్రజాప్రతినిధులు, పోలీస్ అధికారులు, ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## ఇంటర్ విద్యార్థులకు హెచ్ సి ఎల్ టెక్ బీ - కలెక్టర్ ఆధ్వర్యంలో ఈ నెల 30న ఆగస్ట్ 2025

సాఫ్ట్ వెర్ రంగంలో ఉద్యోగ మేళ

జిల్లా డిఐఈఓ గోపాల్

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో హెచ్.సి.ఎల్ టెక్నాలజీస్ వారు నిర్వహిస్తున్న హెచ్.సి.ఎల్ టెక్ బీ ప్రోగ్రాం కొరకు 2024-2025 నా పూర్తి చేసుకున్న వారు ఎంపీసీ, ఎంఈసి, సీఈసీ, బైపీసీ, ఒకేషనల్ కంప్యూటర్స్ విద్యార్థులకు 30 ఆగస్టు 2025 రోజున ఉదయం 10:00గంటలకు ఐసిఎస్ఎస్ కంప్యూటర్ ఎడ్యుకేషన్ నియర్ అంబేద్కర్ స్టాచు హనుమకొండ బిఎస్ఎన్ఎల్ ఆఫీస్ ఎదురుగా. మెగా జాబ్ డ్రైవ్ నిర్వహించనున్నట్లు జిల్లా డిఐఈఓ గోపాల్ తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ రంగ, ప్రవేట్ కళాశాలలో ఎంపీసీ, ఎంఈసి, బైపీసీ,సీఈసీ, ఒకేషనల్ కంప్యూటర్స్, ఎంపీసీలో 75% ఓవరాల్ గాను, 60% మార్కులు మ్యాతమాటిక్స్ లో పొందిన అర్హులైన అభ్యర్థులు తమ (1) పదో తరగతి పాస్ సర్టిఫికెట్ నకలు, (2)ఇంటర్మీడియట్ పాస్ సర్టిఫికెట్ నకలు, (3) ఆధార్ కార్డు నకలు, (4) ఒక ఫోటో, (5) ఆండ్రాయిడ్ మొబైల్ తో డ్రైవ్ స్థలానికి హాజరుకావాలని కోరారు. మరియు పూర్తి వివరాలకు ఈ క్రింది హెచ్.సి. ఎల్. ప్రతినిది సెల్ఫోన్ నెంబర్ ను 7569177071, 79818 34205 సంప్రదించాలని పేర్కొన్నారు.

## గణేష్ నిమజ్జన ప్రదేశాలను పరిశీలించిన సి.పి



**జై భీమ్ న్యూస్ వరంగల్**

వచ్చే నెల 5వ తేదీన ట్రై సిటీ పరిధిలో నిర్వహించే గణేష్ నిమర్జన కార్యక్రమానికి సంబంధించి హనుమకొండ ప్రాంతంలో గణేష్ ప్రతిమలు నిమర్జనము జరిగేకాజీపేటలోని బంధం చెరువు, హనుమకొండలోని సిద్దేశ్వర గుండం, హాసన్ పర్తి చెరువులను వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ సెంట్రల్ జోన్ డీసీపీ షేక్ సలీమా, అదనపు డీసీపీ ప్రభాకర్ రావు,కాస్పెషల్ బ్రాంచ్ ట్రాఫిక్ ఏసీపీ లు జితేందర్ రెడ్డి, సత్యనారాయణ, ఇన్స్ స్పెక్టర్లు సుధాకర్ రెడ్డి,వెంకన్నతో పాటు స్థానిక పోలీస్ అధికారులతో పరిశీంచారు. నిమర్జన కార్యక్రమ నిర్వహణకు చేయాల్సిన ఏర్పాట్లపై క్షేత్ర స్థాయిలో సిపి, సంబంధిత అధికారులతో సమీక్షా చేశారు. ముఖ్యంగా నిమజ్జన జరిగే ప్రాంతంలో ఏర్పాటు చేయాల్సిన క్రెన్లు,సిబ్బంది నియామకం, విద్యుత్తు ఏర్పాట్లు, బారికేడ్ల నిర్మాణం, తెప్పల ఏర్పాటు పై సిపి అధికారులతో చర్చించారు.

## గురుకులా పై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ





**జై భీమ్ న్యూస్ వరంగల్**

ఖిలా వరంగల్ మండలం జక్కలొద్ది లోని మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాల, కళాశాలను వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, వర్ధన్నపేట ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజులతో కలసి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు భవనంలోని డార్మెంటరీ, భోజనశాల, తరగతి గదులను పరిశీలించారు. విద్యార్థుల యోగక్షేమాలు, వారికి కావలసిన అవసరాలను అడిగి తెలుసుకుని విద్యార్థుల వివిధ సబ్జెక్టుల పఠన సామర్థ్యాన్ని పరిశీలించి, విద్యార్థులతో కలిసి భోజనం చేశారు.




# ఉద్యోగుల సమస్యల సాధనకు జాంగ్ సైరన్ మోగిస్తాం

ఉద్యోగ సంఘాల జేఏసీ

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

ఉద్యోగ సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో జేఏసీ కార్యవర్గ సమావేశం చైర్మన్ ఆకుల రాజేందర్ అధ్యక్షతన కలెక్టరేట్ లోని టీ జీ ఓస్ భవన్ లో జరిగింది. ఈ సమావేశంలో ఉద్యోగ, ఉపాధ్యాయ,కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్,పెన్షనర్స్,నాలుగవ తరగతి ఉద్యోగ సంఘాల నేతలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఉద్యోగుల సమస్యల పరిష్కారం కొరకు రాష్ట్ర జేఏసీ తీసుకుంటున్న కార్యాచరణను హనుమకొండ జిల్లాలో ఏ విధంగా ముందుకు తీసుకువెళ్లి విజయవంతం చేయాలో చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా ఆకుల రాజేందర్ మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడి 20 నెలలు పూర్తికావస్తున్న సమస్యలు పరిష్కారానికి నోచుకోవడం లేదని పేర్కొన్నారు. ఉద్యోగ నేతలుగా తమపై తీవ్రమైన ఒత్తిడి ఉందని అన్నారు. రాష్ట్ర జేఏసీ పిలుపుమేరకు కార్యాచరణ ప్రకారం హనుమకొండ జిల్లా నుంచి మొదటగా ఎనిమిదో తేదీన బస్సు యాత్ర మొదలవుతుందని ఆ బస్సు యాత్రలో రాష్ట్ర జేఏసీ మొత్తం హన్మకొండకు చేరుకుంటుందని ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని బస్సు యాత్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.అక్టోబర్ 12వ తేదీన లక్ష మంది ఉద్యోగులతో చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని పెద్ద సంఖ్యలో మన జిల్లా నుంచి ఉద్యోగులు తరలి వెళ్లాలని పిలుపునిచ్చారు.వచ్చే నెల ఒకటో తేదీన పెన్షన్ విగ్రహా దినం ద్వారా మన నిరసనను పెద్ద ఎత్తున తెలియజేయాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పెన్షన్ విద్రోహ దినం పోస్టర్ను ఆవిష్కరించడం జరిగినది.రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగులకు ఇచ్చిన హామీల పరిష్కారం కొరకు జంగ్ సైరన్ మోగిస్తున్నామని పేర్కొన్నారు. గెజిటెడ్ అధికారుల సంఘం నేత అన్నమనేని జగన్ మోహన్ రావు మాట్లాడుతూ సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విపరీతమైన కాలయాపన చేస్తున్నదని పేర్కొంటూ ప్రభుత్వం ఉద్యోగ సంఘాల నేతలతో మాట్లాడినప్పుడు పరిష్కరిస్తామని చెప్తూ తదనంతరం పరిష్కారానికి ఎలాంటి చొరవ చూపడం లేదని పేర్కొన్నారు సబ్ కమిటీ మరియు అధికారుల కమిటీ ఉద్యోగ సంఘాల నేతలతో చర్చలు జరపడానికి మాత్రమే పరిమితమై సమస్యల పరిష్కారం కోసం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని పేర్కొన్నారు. ప్రభుత్వం ఏర్పడి 20 నెలలైనా సమస్యల పరిష్కారంలో ఎలాంటి పురుగోతి లేదని పేర్కొంటూ హనుమకొండ జిల్లా నుంచి ఉద్యమం మొదలవుతుందని,హనుమకొండ జేఏసీ ముందు వరసలో ఉంటూ కార్యాచరణలో భాగస్వామ్యం అవుతుందని పేర్కొన్నారు. పి ఆర్ టి యు అధ్యక్షులు తిరుపతి రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర జేఏసీ పిలుపుమేరకు హనుమకొండ జేఏసీ పక్షాన ఉద్యమాన్ని కార్యాచరణని ముందుకు తీసుకెళ్తామని రాష్ట్ర జేఏసీ ఇచ్చిన కార్యాచరణను విజయవంతం చేయుటకు తమ సంఘం పక్షాన ఉద్యోగ ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొంటారని పేర్కొన్నారు. టీఎస్ యుటిఎఫ్ పక్షాన పెండెం రాజు మాట్లాడుతూ ఇప్పటి వరకు వేచి చూశామని ఇకముందు వేచి చూడడం జరగదని సమస్యలు పరిష్కారం అయ్యేవరకు పోరాటం చేస్తూ కార్యాచరణను ముందుకు తీసుకెళ్తామని పేర్కొన్నారు. డిటిఎఫ్ పక్షాన శ్రీనివాస్ మాట్లాడుతూ తమ సంఘం పూర్తి మద్దతు ప్రకటిస్తూ కార్యాచరణకు మద్దతు ప్రకటిస్తున్నామని పేర్కొన్నారు. ఉపాధ్యాయ సంఘాల నేతలు,పెన్షనర్ల సంఘాల నేతలు,కాంటాక్ట్ ఔట్ సోర్సింగ్ నేతలు రాష్ట జేఏసీ తీసుకున్న కార్యాచరణకు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నేతలు ఆకుల రాజేందర్,జగన్ మోహన్ రావు ,తిరుపతి రెడ్డి,ప్రవీణ్ కుమార్,ఆకవరపు శ్రీనివాస్ కుమార్, పెండెం రాజు,కట్కూరి శ్రీనివాస్,రాజు కుమార్, రియజోద్దీన్, సీతారాం,సర్వర్ హుస్సేన్,రాజి బాబు రావు,కుందూరు గోపాల్ రెడ్డి, బైరి సోమయ్య,రవి ప్రకాష్,విజయ్ మోహన్,శ్రీనివాస్,కిరణ్ కుమార్ గౌడ్,రఘుపతి రెడ్డి,అన్వర్ హుస్సేన్,వినోద్,రాజేష్ కుమార్, పుల్లూరు వేణుగోపాల్, పనికెల రాజేష్ ,రాము నాయక్,సారంగపాణి, లక్ష్మి ప్రసాద్,వెంకటేశ్వర్లు,వెంకట్రాం రెడ్డి,వేణు గోపాల్,శ్యామ్ సుందర్,రాజీవ్,అనూప్,ప్రణయ్,రాజేష్ ఖన్నా,రాజేశ్వర్ రెడ్డి, భరత్,ఫక్రుద్దీన్,నరసింహ రెడ్డి, సాంబయ్య,రాజు, సురేష్,పులి ప్రభాకర్,విజయ్ మోహన్,గోపాల్ రెడ్డి,వీరన్న, హుస్సేన్,అశోక్,రాజు, తదితరులు పాల్గొన్నారు.




# కేయూ మహిళ ఇంజనీరింగ్ కళాశాల ఒక ప్లేస్ మెంట్ నాలెడ్జ్ కేంద్రం

రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వల్లూరి రామచంద్రం

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

కాకతీయ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ ఉమెన్స్ ప్రథమ సంవత్సరం ఇంజనీరింగ్ విద్యార్థులకు గురువారం ఉదయం విశ్వవిద్యాలయం సెట్ హాల్లో కళాశాల ప్రిన్సిపాల్ కె. బిక్షాలు అద్యక్షతన జరిగిన విద్యార్థుల అవగాహన సదస్సులో ముఖ్యఅతిథిగా విచ్చేసిన కాకతీయ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ వల్లూరి రామచంద్రం మాట్లాడుతూ ఈ సంవత్సరం ఇంజనీరింగ్ కళాశాలలో ప్రవేశం పొందిన విద్యార్థులకు, తల్లిదండ్రులకు విశ్వవిద్యాలయంలోని వసతుల గూర్చి, అధ్యాపకులతో నాణ్యమైన విద్యను అందించడంలో మహిళా ఇంజనీరింగ్ కళాశాల అధ్యాపక బృందం ముందంజలో ఉందని విశ్వవిద్యాలయంలో ఎలాంటి ర్యాగింగ్ ఉండదు అని విద్యార్థినులకు మహిళ సెక్యూరిటీ ద్వారా భద్రత కల్పిస్తున్నామని కళాశాలలో విద్యార్థినులను మా సొంత పిల్లలలాగా చూసుకుంటామని వివిధ జిల్లాల నుండి ఇతర ప్రాంతాల నుండి వచ్చిన విద్యార్థుల తల్లిదండ్రులు ఎలాంటి అపోహాలు పెట్టుకోకూడదని అన్నారు. విద్యతోపాటు ఆల్ రౌండ్ ప్రోగ్రామ్స్ నిర్వహిస్తామని అన్నారు. విద్యార్థులకు ప్రతి సెక్షన్ కి ఒక కోఆర్డినేటర్ ఉంటారని అన్నారు. విద్యార్థులు, తల్లిదండ్రులు ధైర్యంతో ముందుకు సాగాలని అన్నారు. ఎన్.ఐ.టి నుండి అతిథిగా విచ్చేసిన ప్రొఫెసర్ ఎమ్.సైలేజ కుమారి మాట్లాడుతూ విద్యార్థులు ఏదైనా సాధించాలి అంటే పట్టుదలతో ముందుకు సాగాలని మానవ శరీరానికి జ్ఞానేంద్రియాలు ఎంత అవసరమో ఇంజనీరింగ్ చదువుకోవాలనుకునే విద్యార్థులకు అన్ని కోర్సులు కూడా అలాంటివే అని సమాజానికి ఏ కోర్సైన ఉపయోగా పడుతుందని అందరూ ఒకే దానికి మొగ్గ చూపాల్సిన అవసరం లేదని ప్రతి సబ్జెక్టు కు విద్యార్థులు మక్కువ చూపాలని అన్నారు. చదువుకోవాలని దృక్పథం ఉన్నవాళ్లు ఏ కళాశాలలోనైనా పట్టు సాధించి ప్లేస్మెంట్ కి హోరులు అవుతారని అన్నారు. ఈ రోజుల్లో కంప్యూటర్ యుగం అయినప్పటికీ ఇంజనీ రింగ్ కోర్సుల ద్వారా ప్రభుత్వ మరియు ప్రైవేటు రంగాలలో కూడా సముచిత స్థానం ఉందని అన్నారు సుమారు కాకతీయ విశ్వవిద్యాలయంలో ప్రతి ఏటా ఆఖరి సంవత్సరం విద్యార్థులు ప్లేస్ మెంట్ ద్వారా ఉపాధి పొందుతున్నారని అన్నారు. విద్యకు భయపడకుండా ముందుకు సాగినప్పుడే సమాజంలో దేనినైనా ఎదుర్కో కలుగుతామని మహిళ అనగానే నిరుత్సా పడాల్సిన అవసరం లేదు అని తాను ఒకప్పుడు తెలుగు మీడియం విద్యార్థినేనని అయినప్పటికీ నా పట్టుదలతో నేను ఈరోజు ప్రొఫెసర్ గా అయ్యానంటే నా లోపల ఉన్న పట్టుదలేనని అన్నారు. మీరు కూడా ఎన్నో శిఖరాలకు ఎదగాలని



కోరుకుంటున్నాను అని ధైర్యం చెప్పారు. ప్రిన్సిపాల్ కె.బిక్షాలు మాట్లాడుతూ మహిళ ఇంజనీరింగ్ కళాశాల 2013లో ఏర్పడినప్పటి నుండి నేటి వరకు క్రమక్రమేన మెరుగు పడుతున్నదని ఇతర కళాశాలలకు దిక్సూచిగా మారిందని ఈ కళాశాలలో ఎన్.ఎస్.ఎస్, ఎన్.సి.సిలు కూడా ఉన్నాయని ప్లేస్మెంట్లో ముందంజలో ఉంటుందని వినూత్నమైన లైబ్రరీ, ల్యాబ్ లు విద్యార్థులకు అందుబాటులో ఉంటాయని వారికి అవగాహన కల్పించడానికి ఇతర ప్రాంతాల్లోని సాంకేతికపరమైన తయారీ కేంద్రాలు క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తామని అన్నారు. ఉదయం సాయంత్రం రిజిస్టర్ కళాశాలను పర్యవేక్షిస్తారని విద్యార్థులకు అనుకూలమైన వసతులు కల్పించడంలో ప్రత్యేక శ్రద్ధ చూపుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు వాణిశ్రీ, వీణ తదితరులు పాల్గొన్నారు.

# సీతంపేటలో చిన్నారిని ఆశీర్వదించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

వర్ధన్నపేట నియోజకవర్గం హాసన్ పర్తి మండలం సీతంపేట గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ బండారి రజిత–కుమారస్వామి (చేరాలు)ల కుమారుడు శివాన్ష్ చిన్నారి మొదటి పుట్టినరోజు వేడుకలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించిన మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు. వీరితోపాటు హనుమకొండ జిల్లా మాజీ జడ్పీ చైర్మన్ మారపెల్లి సుధీర్ బాబు, 66వ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పావుశెట్టి శ్రీధర్, హనుమకొండ జిల్లా రైతు బంధు సమితి మాజీ కన్వీనర్ సంగాల విక్టరీబాబు,హసన్ పర్తి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బండి రజిని కుమార్, మేక భగవాన్ రెడ్డి, బిఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# 31వ తేదీలోగా వసతులు సమకూర్చాలి

**హనుమకొండ కలెక్టర్ స్నేహ శబరీష్**

**జేఎన్ఎస్ స్టేడియంలో తాత్కాలిక స్పోర్ట్స్ స్కూల్ ఏర్పాట్ల పరిశీలన**





**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

హనుమకొండ లోని జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో స్పోర్ట్స్ స్కూల్ కం సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీ తాత్కాలిక ప్రారంభానికి అవసరమైన సదుపాయాలను గురువారం కలెక్టర్ స్నేహ శబరీష్ క్షేత్ర స్థాయిలో పర్యటించి వసతులను పరిశీలించారు. ఈ సందర్భంగా స్టేడియం ఆవరణలో ఉన్న హాస్టల్ భవనాలు, అవుట్ డోర్, క్రీడా మైదానాలను పరిశీలించి వాటిలో చేపట్టాల్సిన మరమ్మత్తులు, కల్పించాల్సిన సదుపాయాలను విద్యార్థులకు క్రీడా సదుపాయాలు ఈనెల 31వ తేదీలోగా ఏర్పాట్లు సిద్ధం చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా డివైఎస్ఓ అశోక్ కుమార్ ను ప్రస్తుతం ఏర్పాటు చేసిన మౌలిక వసతుల గురించి చర్చించారు. అలాగే జేఎన్ఎస్ స్టేడియం ఆవరణలో విద్యార్థులకు హాస్టల్ వసతిలో ఉండాల్సిన సదుపాయల కల్పనకు, ఇండోర్, అవుట్ డోర్ క్రీడా సదుపాయాలు, పరికరాల ఏర్పాటుకు, అవసరమైన మరమ్మత్తులకు వెంటనే పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అధికారులు ఈఈ. ఆర్ అండ్ బీ సురేష్, నరేందర్ రెడ్డి, కోచ్ లు తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాల కారణంగా కే.యూ డిగ్రీ పీజీ పరీక్షలు వాయిదా : ఆచార్య కట్ల రాజేందర్

**జై భీమ్ న్యూస్ కే.యూ క్యాంపస్**

భారీ వర్షాల కారణంగా కాకతీయ విశ్వవిద్యాయలయ పరిధిలో ఆగస్టు 28, 29 తేదిలలో జరుగు డిగ్రీ, మరియు పి.జి. పరిక్షలు వాయిదా వేస్తునట్టు, తిరిగి ఈ పరిక్షలు ఎప్పుడు నిర్వహించేది త్వరలో ప్రకటిస్తామని, అయితే మిగితా పరిక్షలు ముందుగా ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం జరుగుతాయి అని తెలుపుతూ పరిక్షల నియంత్రణ అధికారి ఆచార్య రాజేందర్ కట్ల సర్కులర్ విడుదల చేశారు.

# రాష్ట్ర వ్యాప్తంగా 4,472 గ్రామాల్లో విలేజ్ క్లినిక్

**అమరావతి,ఆగస్టు 28(జై భీమ్ న్యూస్) :**

ఏపీ వ్యాప్తంగా 4,472 గ్రామాల్లో విలేజ్ క్లినిక్ లు ఏర్పాటు చేయాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించింది. రూ.1,129 కోట్లతో సొంత భవనాలను నిర్మించ తలపెట్టింది. ఏడాది వ్యవధిలో నిర్మాణ పనులు పూర్తి చేయాలని మంత్రి సత్యకుమార్ అధికారులను ఆదేశించారు. నిర్మాణ పనులకు అవసరమయ్యే మొత్తం ఖర్చులో 80శాతం కేంద్రమే భరిస్తుందని తెలిపారు. రాష్ట్రంలో మరో 1,379 నూతన భవనాలను రూ.753 కోట్లతో నిర్మించాల్సి ఉందన్నారు. వీటిని 16వ ఆర్థిక సంఘం నిధులతో చేపట్టేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నామని మంత్రి చెప్పారు.

# వరద ముంపు ప్రాంతాల్లో పర్యటించిన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్యతో ఎమ్మెల్యేలు





**దేశాయిపేటలోని చిన్న వడ్డేపల్లి చెరువు, దామెర చెరువుల ప్రస్తుత పరిస్థితిని పరిశీలించిన ఎంపీ**

**ముంపు ప్రాంతాల్లో పర్యటిస్తూ స్థానిక ప్రజలతో మాట్లాడి వారిని సమస్యలను తెలుసుకుంటూ, అప్రమత్తం చేసిన ఎంపీ**

**వరద ముంపు ప్రాంతాల్లో ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారును ఆదేశించిన ఎంపీ**

**వరంగల్ జిల్లా జై భీమ్ న్యూస్**

భారీ వర్షాలు నేపథ్యంలో వరంగల్ నగరంలోని దేశాయి పేట చిన్న వడ్డేపల్లి చెరువు, దామెర చెరువులను వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య గురువారం శాసనసభ్యులు కే.ఆర్. నాగరాజు, జిల్లా అధికారులతో కలిసి సందర్శించారు. రెవెన్యూ, మున్సిపల్ అధికారుల నుంచి చెరువుల ప్రస్తుత పరిస్థితి గురించి వివరాలు తెలుసుకున్నారు. చెరువుల నీటి మట్టాన్ని తరచుగా పరిశీలిస్తూ, ఎలాంటి ప్రమాదం జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. ముంపు ప్రాంతాల్లో నివసించే ప్రజలను అప్రమత్తం చేయాలని, అవసరమైతే సురక్షిత ప్రదేశాలకు తరలించే ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఎటువంటి అత్యవసర పరిస్థితి తలెత్తినా వెంటనే స్పందించి ప్రజల ప్రాణ, ఆస్తులను కాపాడేలా జాగ్రత్తలు తీసుకోవాలని డాక్టర్ కావ్య స్పష్టం చేశారు. అనంతరం ఎనుమాముల, ఎస్. ఆర్ కాలనీ 14వ డివిజన్ లో పర్యటించి స్థానిక ప్రజాలతో ఎంపీ మాట్లాడారు. ప్రజలు ఎలాంటి ఆందోళన చెందవద్దని, ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు, అధికారులు కలిసి మీ రక్షణ కోసం అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రతి చెరువు పరిస్థితిని దగ్గరగా పరిశీలిస్తున్నామని భరోసా ఇచ్చారు. అనంతరం గణేష్ నిమజ్జనం కోసం చెరువు వద్ద జరగనున్న ఏర్పాట్లను పర్యవేక్షించి సమర్ధ నిర్వహణకు అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్, డీసీపీలు రాయల ప్రభాకర్, షేక్ సలీమా, వరంగల్ సబ్ డివిజన్ ఎస్పి శుభం ప్రకాష్, ఇరిగేషన్ మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మద్యం మత్తులో మహిళపై అఘాయిత్యానికి పాల్పడి కొట్టిన వ్యక్తిపై కేసు నమోదు

**మంచిర్యాల జిల్లా జై భీమ్ న్యూస్**



మందమర్రి పట్టణం ఫస్ట్ జోనుకు చెందిన 55 సం.లు గల మహిళను ఆమె ఇంటి ముందు నివాసముండే గంధం శ్రీకాంత్(31) సింగరేణి ఉద్యోగి, (టూ ఇంక్లైన్ గోదావరిఖని). అనునతను ఇంట్లో పప్పు ఉడికిందా లేదా చూడటానికి బాధితురాలిని ఇంట్లోకి పిలిచి, ఆమె లోపలికి వచ్చిన వెంటనే తలుపులు మూసి ఆమెను చేతులతో ఇష్టం వచ్చినట్లు కొడుతూ, వెయ్యి రూపాయలు ఇస్తాను నేను చెప్పినట్లు విను లేకుంటే నేను చంపేస్తాను అని బెదిరించాడు. ఆమె భయంతో గట్టిగా అరవడంతో, దగ్గర్లో ఉన్న బాధితురాలి కోడలు వచ్చి నిందితుని ఒక ఇంటి డోర్ కొట్టడంతో, నిందితుడు వెనుక గోడ దూకి పారిపోయాడు, ఈ సంఘటనపై బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు మందమరి ఎస్సై రాజశేఖర్ తెలిపారు.

# రేవంత్ రూపంలో ఉన్న వినాయక విగ్రహాన్ని తొలగించాలని రాజాసింగ్ డిమాండ్

**హైదరాబాద్ అఘాపురాలో సీఎం రేవంత్ రూపంలో గణేశ్ విగ్రహం**

**రేవంత్ రెడ్డి దేవుడు కాదన్న రాజాసింగ్**

**హిందూ సమాజం మనోభావాలను దెబ్బతీస్తాయని వ్యాఖ్య**

**హైద్రాబాద్ జై భీమ్ న్యూస్**



హైదరాబాద్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రూపంలో ఏర్పాటు చేసిన ఓ గణనాథుడి విగ్రహం వివాదానికి కేంద్ర బిందువుగా మారింది. గోషామహల్ నియోజకవర్గం పరిధిలో నెలకొల్పిన ఈ విగ్రహంపై స్థానిక ఎమ్మెల్యే రాజాసింగ్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఇది హిందూ మనోభావాలను కించపరచడమేనని ఆరోపిస్తూ, విగ్రహాన్ని తక్షణమే తొలగించాలని డిమాండ్ చేశారు. వివరాల్లోకి వెళితే, వినాయక చవితి వేడుకల సందర్భంగా గోషామహల్ నియోజకవర్గంలోని అఘాపురాలో తెలంగాణ ఫిషరీస్ కమిటీ ఛైర్మన్ మెట్టు సాయి కుమార్ ఆధ్వర్యంలో ఒక విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. ఈ విగ్రహాన్ని సీఎం రేవంత్ రెడ్డిని పోలినట్లుగా రూపొందించారు. ఈ విషయం తెలుసుకున్న రాజాసింగ్ తీవ్రంగా స్పందించారు. సీఎం రేవంత్ రెడ్డి దేవుడు కాదు, ఆయన రూపంలో విగ్రహం పెట్టడం సరికాదు అని రాజాసింగ్ వ్యాఖ్యానించారు. ఈ విగ్రహాన్ని, మండపాన్ని వెంటనే తొలగించేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ ఆయన హైదరాబాద్ పోలీస్ కమిషనర్‌కు లేఖ రాశారు. ముఖ్యమంత్రిపై గౌరవంతోనే విగ్రహం పెట్టి ఉండవచ్చని, కానీ ఇలాంటి చర్యలు హిందూ సమాజం మనోభావాలను దెబ్బతీస్తాయని తన లేఖలో పేర్కొన్నారు. మత విశ్వాసాలను ప్రతి ఒక్కరూ గౌరవించాలని ఆయన సూచించారు.

# భారీ వర్షాలతో అధికారుల అప్రమత్తం

**అమరావతి,ఆగస్టు 28(జై భీమ్ న్యూస్):**

బంగాళాఖాతంలో అల్పపీడనంతో ఏపీ వ్యాప్తంగా పలుచోట్ల వర్షాలు కురుస్తున్నాయి. ఈ నేపథ్యంలో అధికారులతో హోంమంత్రి అనిత సమీక్ష నిర్వహించారు. వివిధ జిల్లాల కలెక్టర్లతో ఆమె ఫోన్‌లో మాట్లాడారు. జిల్లాల్లో కంట్రోల్ రూమ్స్ ఏర్పాటు– చేయాలని మంత్రి ఆదేశించారు. కృష్ణా పరివాహకంతో పాటు– లోతట్టు– ప్రాంత ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలన్నారు. అధికారులు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండాలన్నారు. సహాయక చర్యలకు ఎస్డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్ బృందాలను సిద్ధంగా ఉంచాలని మంత్రి ఆదేశించారు. ప్రమాదకర హోర్డింగులు, కూలిన చెట్లను వెంటనే తొలగించాలన్నారు. మరోవైపు విద్యుత్ అధికారులతో ఆ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ (ఏ÷ఎషషూశష శు ఔషపశస) –టె–లికాన్ఫరెన్స్ నిర్వహించారు. వర్షాలతో విద్యుత్ సమస్యలు ఎక్కడెక్కడ తలెత్తాయని ఆయన ఆరా తీశారు. ప్రజలకు ఇబ్బంది లేకుండా అన్ని ముందస్తు చర్యలు చేపట్టాలని మంత్రి ఆదేశించారు. ఒక–టె–ండు చోట్ల మినహా పెద్ద ఇబ్బందులు తలెత్తలేదని అధికారులు ఆయనకు తెలిపారు. ఉత్తరాంధ్రలో నీటి ప్రవాహం అధికంగా ఉన్న ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేసి తగిన జాగ్రత్త చర్యలు తీసుకుంటు–న్నట్లు– వెల్లడించారు. విద్యుత్ ప్రమాదాలు తలెత్తకుండా ప్రజల్ని అప్రమత్తం చేయాలని అధికారులకు గొట్టిపాటి సూచించారు. వినాయక విగ్రహాల తరలింపు సమయంలోనూ సిబ్బంది అప్రమత్తంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు.

# భవిష్యత్తు విద్యా ప్రమాణాల దృష్ట్య టీచింగ్ స్కిల్స్ అప్డేట్ చేసుకోవాలి




**జై భీమ్ న్యూస్ కే.యూ క్యాంపస్**

“బోధనా నైపుణ్యాలను మెరుగుపరుచుకోండి” అని కాకతీయ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం అన్నారు, విశ్వవిద్యాలయ కామర్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పి.అమరావేణి అద్యక్షతన, విశ్వవిద్యాలయ కామర్స్ కళాశాల సెమినార్ హాల్ లో “డేటా డ్రివెన్ టీచింగ్ బిజినెస్ అనాలటిక్స్ అండ్ పవర్ బి.ఐ. ఫర్ ఎద్యుకేటర్స్” అనే అంశం పై ప్రారంభించిన మూడు రోజుల కార్యశాల మొదటి రోజు సమావేశం లో ముఖ్య అతిదిగా పాల్గొని ప్రసంగించారు, అధ్యాపకుడు మారుతున్నా పరిస్తితిలకు అనుగుణంగా తన జ్ఞానాని పెంచుకోవాలి అన్నారు, 21 వ శాతబ్దం లో డేటా అనేది కీలక పాత్ర వహిస్తుంది అన్నారు, ట్రెండ్స్ కు తగ్గట్టుగా బోధనా మెలుకువలు ఏర్చుకోవాలి అన్నారు, వ్యూహాత్మక ప్రణాళికలో ముఖ్య భూమిక వహిస్తుంది అన్నారు, యూనివర్సిటీ ని ఉదాహరణ గా తీసుకుంటే విద్యార్థులు హాజరు, తరగతి గది దోరణలు వంటివి తెలుసుకొని అనుకూల బోధన తో ముందుకు పోవచ్చు అన్నారు, డీన్ ఆచార్య రాజేందర్ కట్ల మాట్లాడుతూ డేటా డ్రివెన్ టీచింగ్ బిజినెస్ అనాలటిక్స్ అండ్ పవర్ బి.ఐ. అనేది ప్రస్తుత అవసరం అన్నారు, ఈ దీషలో టీచింగ్ ద్వార విద్యార్ధి లో రూపాంతరం జరుగుతుంది అన్నారు, హ్యూహత్మక నిర్ణయాలు తీసుకోవటం దీనిద్వారా సాధ్యం అన్నారు, పాఠ్య ప్రణాళిక అధ్యక్షురాలు ఆచార్య పి. వరలక్ష్మి మాట్లాడుతూ ప్రస్తుత కోర్స్ స్ట్రక్చర్ ను, పరిక్షల ప్రణాళిక, మార్కుల విభజన తెలిపారు, పి.జి.కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఎస్.నరసింహ చారి మాట్లాడుతూ ఈ అంశం పై కార్యశాల నిర్వహించటం అబినందనియం అన్నారు, కార్యశాల అద్యక్షులు ఆచార్య పి. అమరావేణి మాట్లాడుతూ మొత్తం 3 రోజుల కార్యశాల లో వివిధ అంశాల పై నిపుణుల చేత కార్యశాల నిర్వహిస్తునట్టు, మొత్తం కాకతీయ విశ్వవిద్యాలయ పరిధిలోని వివిద కళాశాల ల నుంచి 40 ఎం.బి.ఎ. మంది బోధనా సిబ్బంది పాల్గొన్నారు, ఈ కార్యక్రమం లో వివిధ కళాశాల సిబ్బంది తో పాటు డాక్టర్ ఫణింద్ర కుమార్, డాక్టర్ ప్రగతి తదితరాలు పాల్గొన్నారు.

# దిన్నూరు దళితులపై గూండాయిజం: చలవాది నారాయణస్వామి

**బెంగళూరు, ఆగస్టు 26:**



కర్ణాటక రాష్ట్రంలోని మహాదేవపుర నియోజకవర్గం కడుగోడి వార్డు దిన్నూరు గ్రామంలో దళితులపై గూండాయిజం జరుగుతోందని శాసనమండలిలో ప్రతిపక్ష నాయకుడు చలవాది నారాయణస్వామి ఆరోపించారు. మంగళవారం విధానసౌధలో ఈ విషయంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి ఫిర్యాదు చేసిన తర్వాత విలేకరులతో మాట్లాడుతూ, ఈ విషయంలో రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్‌కు కూడా అభ్యర్థన చేస్తామని చెప్పారు. షెడ్యూల్డ్ కులాలు మరియు షెడ్యూల్డ్ తెగల విజిలెన్స్ కమిటీ సమావేశంలో, దిన్నూరు గ్రామంలోని దళితుల భూములను అటవీ శాఖ అధికారులు అక్రమంగా స్వాధీనం చేసుకుని, వారి ఇళ్లను కూల్చివేసి, భూమిని స్వాధీనం చేసుకున్న విషయాన్ని నేను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లాను. ఈ కేసుకు సంబంధించి కోర్టులో కేసు ఉందని ఆయన అభ్యంతరం వ్యక్తం చేశారు. 711 ఎకరాల భూమి అటవీ శాఖకు చెందినదని ఆయన పేర్కొన్నారు. 250-300 ఎకరాలు కెఐఎడిబి ఆధీనంలో ఉన్నాయి. ఇప్పటికే ఫ్యాక్టరీలు నిర్మించబడ్డాయి. 250 ఎకరాలు రైల్వేలకు చెందినవి. కొందరు ప్రైవేట్‌గా భూమిని సేకరించి ఫ్యాక్టరీలు నిర్మించారు. అక్కడ అపార్ట్‌మెంట్లు కూడా వచ్చాయని నారాయణస్వామి వివరించారు. మెట్రోకు 45 ఎకరాలు ఇచ్చారు. 120 ఎకరాలు మాత్రమే మిగిలి ఉన్నాయి. ఇది ఖచ్చితంగా ఆ పట్టణంలోని దళితుల భూమి. అక్కడ దిన్నూర్ అనే గ్రామం లేదు. 1950లో, బానిసలుగా పనిచేస్తున్న వారికి పరిహారం అందించడానికి ప్రభుత్వం ఈ భూమిని 4 ఎకరాలు మరియు 5 ఎకరాలుగా విభజించింది. వారు ఇళ్ళు కూడా ఇచ్చారని ఆయన అన్నారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE
సమస్యలపై సమరంగా Jai Bheem TV సామాన్యుడి ఆయుధంగా

# వర్షాలతో అప్రమత్తంగా ఉండాలి



## ప్రజలకు అందుబాటులో ఉంటూ సహాయక చర్యలు గోదావరికి వరదలతో పలు ప్రాంతాల్లో అడ్లూరి లక్ష్మణ్ పర్యటన

జగిత్యాల,ఆగస్ట్28(జై భీమ్ న్యూస్): జగిత్యాల జిల్లాలో నిన్నటి నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల వల్ల లోతట్టు- ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర ఎస్సీ ఎస్టీ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. అధికారులు ఎక్కడ ఎలాంటి సమస్య రాకుండా ఎప్పటికప్పుడు సత్వరమే స్పందించాలని ఆదేశించారు. ఎలాంటి ఆస్తి ప్రాణనష్టం జరగకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని సూచించారు. ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా గోదావరికి వస్తున్న భారీ వరద దృష్ట్యా గురువారం ధర్మపురి గోదావరి నది, ధర్మపురి మండలం నేరెళ్లలో, జగిత్యాల మండలం అనంతారం బ్రిడ్జి, రాయికల్ మండలం రామోజీపేట బ్రిడ్జి, ఇటిక్యాలలో లోలెవెల్ బ్రిడ్జిని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయా ప్రాంతాల్లో ప్రజలను అప్రమత్తంగా ఉంచాలని అధికారులకు సూచించారు. ముందు జాగ్రత్తగా చేపట్టాల్సిన చర్యల పై మంత్రి అధికారులకు కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ శ్రీరాంసాగర్ ప్రాజెక్టు నుండి 39 గేట్ల ద్వారా నీటిని గోదావరి నదిలోకి వదిలారనీ పేర్కొన్నారు. కడెం ప్రాజెక్టు నుండి 6 గేట్ల ద్వారా గోదావరి నదిలోకి నీటిని వదిలారనీ, గోదావరి నదిలోకి భారీగా నీటి ప్రవాహం వస్తున్నందున గోదావరి నది తీర ప్రాంతాలలో లోతట్టు- తీర ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలనీ సూచనలు చేశారు. ఆయా ప్రాంతాల్లో ప్రజలు ఎప్పటికప్పుడు





అప్రమత్తం చేస్తూ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. ఎగువ ప్రాంతాల్లో గత కొద్ది రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో ఎస్ ఆర్ ఎస్ పి, కడెం ప్రాజెక్టు గేట్లు- ఎత్తడంతో గోదావరిలోకి నీటి ప్రవాహం ఎక్కువ ఉన్నందున గోదావరిలో భారీగా వరద వస్తున్న దృష్ట్యా జిల్లా అధికార యంత్రాంగంతో తో కలిసి గోదావరి నది పరివాహక ప్రాంతాన్ని పరిశీలించామని తెలిపారు.. గత 15 రోజులుగా ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి వరద పై రాష్ట్రంలో ఉన్న అన్ని జిల్లాల అధికారులతో సమీక్ష నిర్వహించారని పేర్కొన్నారు. లోతట్టు- ప్రాంతాల్లో ఉన్న ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని అధికారులకు సూచించడం జరిగిందని, ప్రజలు ఆందోళన పడాల్సిన అవసరం లేదని, ఎప్పటికప్పుడు జిల్లా అధికారులు, పోలీసులు అందుబాటు-లో ఉంటారని, అధికారులకు కూడా తీర ప్రాంత ప్రజలు సహకరించాలని మంత్రి లక్ష్మణ్ కుమార్ సూచించారు. ప్రజలంతా ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం ప్రజలకు అండగా ఉంటు-ందని పేర్కొన్నారు. ఎక్కడ ఏ అవసరం వచ్చినా అధికారులను తమను సంప్రదించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల ఆర్డీవో మధుసూదన్, నీటిపారుదల శాఖ అధికారులు మున్సిపల్ కమిషనర్ ఎంపీడీవో తహసీల్దారులు, పోలీస్ సిబ్బంది సిఐఎస్ఐ, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# చనిపోయిన వారి కుటుంబాలను ఆదుకోవాలి











## వరదనష్ట బాధజతులకు తోణ సాయం అందించాలి
## పునరావాస బాధితులను పరామర్శించిన ఎంపి రఘునందన్

**మెదక్,ఆగస్ట్28(జై భీమ్ న్యూస్):**

వరదల్లో చనిపోయిన వారి కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని మెదక్ ఎంపీ రఘునందన్‌రావు డిమాండ్ చేశారు. వరదల్లో నష్టపోయిన వారిని కూడా ఆదుకోవాలన్నారు. విద్యుత్ పునరుద్ధరణ పనులు తోణం చేపట్టాలన్నారు. మెదక్‌లోని జీకేఆర్ ఫంక్షన్ హాలులో ఏర్పాటు-చేసిన పునరావాస కేంద్రంలో వరద బాధితులను పరామర్శించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. పోచారంలో ఇద్దరు వ్యక్తులు గల్లంతయ్యారు. వారిలో ఒకరి మృతదేహం లభ్యమైంది.. మరొకరి కోసం ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలు గాలిస్తున్నాయి. మెదక్‌జిల్లాలో పునరుద్ధరణ పనుల కోసం జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి వివేక్ రూ. కోటి వరద సాయం ప్రకటించారు. మెదక్ పట్టణంలోని పిల్లికొట్టాల సబ్‌స్టేషన్ పూర్తిగా నీట మునిగింది. ఆ ఒక్క సబ్ స్టేషన్ పునరుద్ధరించాలంటేనే రూ.3 కోట్లు- ఖర్చవుతాయి. రహదారులు కొట్టుకుపోయాయి, అనేక మంది ఇళ్లు కోల్పోయి నిరాశ్రయులయ్యారు. లోతట్టు ప్రాంతాలన్నీ ఇంకా జలదిగ్బంధంలోనే ఉన్నాయి. విపత్తు సాయం పెంచాలని, మృతుల కుటుంబాలకు రూ.50లక్షల చొప్పున పరిహారం, వారి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేసారు. రాష్ట్ర ప్రభుత్వం హెలికాప్టర్ పంపడంలో ఆలస్యం కావడం వల్లే ఆ ఇద్దరు చనిపోయారని గ్రామస్థులు బాధపడుతున్నారు. రామాయంపేట- సిద్దిపేట మధ్య జాతీయ రహదారిలో నందిగామ వద్ద పాత బ్రిడ్జినే జాతీయ రహదారికి అనుసంధానించడం వల్ల అది దెబ్బతిని రాకపోకలకు ఆటంకమేర్పడింది. పాత బ్రిడ్జి స్థానంలో కొత్త బ్రిడ్జి నిర్మించాలని రఘునందన్‌రావు డిమాండ్ చేశారు.

# జంటజలాశయాలకు భారీగా వరద

## హిమాయత్ సాగర్ నాలుగు గేట్లు ఎత్తివేత
## నిండుకుండలా హుస్సన్ సాగర్

**హైదరాబాద్,ఆగస్టు 28(జై భీమ్ న్యూస్) :**

రెడ్రోజులుగా హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలు జంట జలాశయాలను నిండుకుండలా మార్చాయి. హిమాయత్ సాగర్, ఉస్మాన్ సాగర్‌లకు ఎగువ ప్రాంతాల నుంచి వరద నీరు భారీగా చేరుతోంది. చేవెళ్ల, వికారాబాద్, మొయినాబాద్, మోమిన్‌పేట, చిలుకూరు వంటి మండలాల్లో కురుస్తున్న వర్షాల ప్రభావంతో జలాశయాలకు గణనీయంగా ఇన్‌ఫ్లో పెరిగింది. హిమాయత్ సాగర్‌కు ప్రస్తుతం సుమారు 2,500 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తోంది. నీటి మట్టం పెరుగుతున్న నేపథ్యంలో అధికారులు మూడు గేట్లు- ఎత్తి, 2,300 క్యూసెక్కుల వరద నీటిని మూసీ నదిలోకి విడుదల చేస్తున్నారు. ఇదే సమయంలో ఉస్మాన్ సాగర్‌లోనూ భారీగా నీరు చేరుతోంది. ఈ జలాశయానికి సుమారు 1,600 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో రావడంతో అధికారులు నాలుగు గేట్లు- ఎత్తి 2,106 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. దీంతో మూసీ పరివాహక ప్రాంతాల్లో నీటి మట్టం పెరుగుతున్నది. ఈ క్రమంలో అధికారులు అక్కడి ప్రజలను అప్రమత్తం చేశారు. అవసరమైతే సురక్షిత ప్రాంతాలకు తరలించుకునేలా సూచనలు చేస్తున్నారు. వరదనీటి విడుదల కారణంగా తక్కువ ప్రాంతాలు ప్రభావితమయ్యే అవకాశం ఉందని, జాగ్రత్తలు తప్పనిసరిగా తీసుకోవాలని హెచ్చరించారు. ఇక జంట జలాశయాల్లో వరద నీరు కొనసాగుతున్న పరిస్థితి ఇంకా రెండు రోజుల పాటు- కురిసే వర్షాలపై ఆధారపడి ఉండనుంది. వర్షాల తీవ్రత అలాగే ఉంటే మరిన్ని గేట్లు ఎత్తే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. ప్రస్తుతం నగరంలోని జంట జలాశయాల పరిస్థితిని అధికారులు సమీక్షిస్తూ, నిరంతరంగా పర్యవేక్షిస్తున్నారు. వరద నీటిని సురక్షితంగా వదులుతూ, మూసీ పరివాహక ప్రాంత ప్రజలకు ఎటు-వంటి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకుంటామని భరోసా ఇస్తున్నారు. భారీ వర్షాల కారణంగా హైదరాబాద్ నగరంలోని హుస్సేన్ సాగర్‌కు ఎగువ ప్రాంతాల నుంచి వరద నీరు పోటెత్తింది. ఫుల్ ట్యాంక్ లెవెల్ దాటినట్లు- అధికారులు చెబుతున్నారు. బంజారా, పికెట్, కూకట్ పల్లి నాలాల నుంచి హుస్సేన్ సాగర్ లోకి వరద నీరు వచ్చి చేరింది. హుస్సేన్ సాగర్‌కు ఇన్ ఎ÷-లో 1520 క్యూసెక్కులు ఉండగా.. 1190 క్యూసెక్కుల నీరు మూసిలోకి విడుదల చేస్తున్నారు. హుస్సేన్ సాగర్ ప్రస్తుత నీటిమట్టం 513.75 మీటర్లు కాగా.. హుస్సేన్ సాగర్ ఫుల్ ట్యాంక్ లెవెల్ 513.41 మీటర్లు ఉంది. హుస్సేన్ సాగర్ నుంచి తూముల ద్వారా నీటిని మూసి లోకి వదులుతున్నట్లు- అధికారులు చెబుతున్నారు. పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.



HEAD OFFICE FLAT NO 101 2ND FLOOR SADGURU APTS BEHIND BAZAR THARANKA SEC BAD 500017,
HYDERABAD TELANGANA STATE OFFICE
PHONE NAMBER 9603437744, 7729045143,9441015254,7893948284 EMAIL : JAIBHEEMTVINDIA@GMAIL. COM, WEBSITE: WWW.JAIBHEEM,TV.COM